Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345


VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 230 విశాఖపట్నం, 27 జూన్ 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి



పేదరిక నిర్మూలనకు కుప్పం నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టబోతున్నామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజం కోసం వేసే తొలి అడుగు కుప్పం నుంచే మొదలు పెట్టనున్నట్లు తెలిపారు. పేదరికం లేని గ్రామం...పేదరికం లేని మండలం... పేదరికం లేని నియోజక వర్గంగా ముమ్మందు కుప్పాన్ని తయారు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందుకోసం ఒక ప్రణాళికతో అధికారులు పని చేయాలని సూచించారు.

సింపుల్ గవర్నమెంట్... ఎఫెక్టివ్ గవర్నెన్స్ తన విధామని అధికారులకు తెలిపారు. గత అడ్మినిస్ట్రేషన్‌కు... ఇప్పటికీ చాలా వ్యత్యాసం ఉండబోతోందన్నారు. అధికారులు ఫిజికల్... వర్చువల్ పని విధానాలకు సిద్ధపడాలన్నారు. బలవంతపు జనసమీకరణతో పెద్ద పెద్ద సమావేశాలు, భారీ కాన్వాయ్‌లతో సైరన్ల మోతతో హంగామాలు తమ ప్రభుత్వంలో ఉండవని స్పష్టం చేశారు. సాయంత్రం 6

(మిగతా 2లో)

## రోడ్లు సరిగా లేకపోతే.. టోల్ వసూలు చేయొద్దు



దిల్లీ: టోల్ ఛార్జీల వసూలు గురించి కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్లు సరిగా నిర్వహించలేనప్పుడు టోల్ వసూలు చేయొద్దని ఆయా ఏజెన్సీలకు సూచించారు. గుంతలతో కూడిన రోడ్లు, టోల్ ప్లాజాల వద్ద రద్దీ.. ఏమాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. శాటిలైట్ ఆధారిత టోల్ వసూలుపై నిర్వహించిన గ్లోబల్ వర్క్‌షాప్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

"మీరు మంచి సేవలు అందించలేనప్పుడు టోల్ ఛార్జీ వసూలు చేయొద్దు. రోడ్లు బాగా లేకపోతే ప్రజలు హర్షించరు. చాలామంది ఇప్పటికే సోషల్‌మీడియా వేదికగా పోస్టులు పెడుతున్నారు. కాబట్టి మంచి రోడ్లు అందివ్వలేనప్పుడు టోల్ వసూలు చేయకూడదు. ఒకవేళ గుంతలతో కూడిన రోడ్లపై టోల్ వసూలు చేస్తే రాజకీయ నాయకులుగా మేం ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది" అని గడ్కరీ అన్నారు. టోల్ ప్లాజాల వద్ద

(మిగతా 2లో)

## ఐదేళ్లలో కేంద్రం విడుదల చేసిన రూ.1,066 కోట్లు ఏమయ్యాయి?



అమరావతి: స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి ఉన్నతాధికారులు, ఇంజినీర్లు హాజరయ్యారు. కార్పొరేషన్ పనితీరుపై డిప్యూటీ సీఎంకు అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. స్వచ్ఛాంధ్రకు నిధుల లభ్యత, ఖర్చుల వివరాలపై డిప్యూటీ సీఎం ఆరా తీశారు. గత ఐదేళ్లలో కేంద్రం విడుదల చేసిన రూ.1,066 కోట్లు ఏమయ్యాయని అధికారులను ప్రశ్నించారు. కేంద్ర నిధులను రాష్ట్ర ఆర్థికశాఖ స్వచ్ఛాంధ్రకు విడుదల చేయలేదని అధికారులు తెలిపారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరాశాఖలపై గురువారం డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటా..



అమరావతి: కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉంటానని ప్రజలకు మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. ఉండవల్లిలోని నివాసంలో బుధవారం నిర్వహించిన 'ప్రజాదర్బార్'కు మంగళగిరితో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు. ఉదయం నుంచే నారా లోకేశ్‌ను నేరుగా కలిసి తమ సమస్యలు విన్నవించేందుకు బారులు తీరారు. ఎవరూ అధైర్యపడవద్దని, సమస్యలను

(మిగతా 2లో)

## వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు



నరసరావుపేట: పల్నాడు జిల్లా మాచర్ల వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎట్టకేలకు అరెస్టయ్యారు. ఎన్నికల సమయంలో పాల్పడిన నేరాలకు సంబంధించి హైకోర్టు తాత్కాలిక ఉపశమనం నేపథ్యంలో పిన్నెల్లి ఇంతకాలం అరెస్టు కాలేదు. ముందస్తు బెయిల్ పిటిషన్లను హైకోర్టు కొట్టివేయడంతో పోలీసులు వెంటనే ఆయన్ను నరసరావుపేటలో అదుపులోకి తీసుకుని పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి తరలించారు.

మే 13న పోలింగ్ రోజు మాచర్ల నియోజకవర్గంలో పిన్నెల్లి రెచ్చిపోయారు. రెంటచింతల మండలం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేశారు. బయటకు వస్తున్న సమయంలో చెరుకూరి నాగశిరోమణి అనే మహిళ నిలదీయటంతో ఆమెను తీవ్రంగా హెచ్చరిస్తూ దుర్భాషలాడారు. దీనిపై రెంటచింతల పోలీసులు 506, 509 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈవీఎం ధ్వంసం చేయడాన్ని అడ్డుకోబోయిన తెదేపా ఏజెంట్ నంబూరి శేషగిరిరావుపై దాడి చేశారు. దీనిపై ఎమ్మెల్యే, మరో 15 మందిపై సెక్షన్ 307, 147, 148, 120బీ, 324, రెడ్‌విత్

(మిగతా 2లో)

## ఇంటర్ ప్రథమ సంవత్సరం సప్లిమెంటరీ ఫలితాలు విడుదల



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల ఫలితాలు జూన్ 26 (బుధవారం) సాయంత్రం 4 గంటలకు ఇంటర్మీడియట్ విద్యామండలి కార్యాలయంలో మంత్రి లోకేష్ విడుదల చేశారు. సప్లిమెంటరీలో మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులకు మంత్రి లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలకు సుమారు 3.40 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితియ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించిన

(మిగతా 2లో)

## విజయవాడ ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయానికి ఉత్తమ కార్యాలయంగా అవార్డు



**విజయవాడ, (పీఐబీ):** ప్రాంతీయ పాస్పోర్ట్ కార్యాలయం విజయవాడ 2023-24 సంవత్సరంలో పౌరులకు ఉత్తమమైన సేవా ప్రమాణాలను అందించినందుకు దాని విభాగంలో ఉత్తమ కార్యాలయంగా అవార్డు పొందింది. విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ నుండి ప్రాంతీయ పాస్పోర్ట్ అధికారి (ఆర్‌పిఓ) శివ హర్ష అవార్డు అందుకున్నారు.

3,70,123 పాస్పోర్ట్ సంబంధిత సేవలను అందించడంలో సహకరించినందుకు డిపార్టమెంట్ ఆఫ్ పోస్ట్స్, ఆంధ్రప్రదేశ్ పోలీస్, M/s టిసిఎస్ మరియు టీమ్ ఆర్ పి ఓ సహా అన్ని వాటాదారుల సహకారానికి పాస్పోర్ట్ అధికారి ధన్యవాదాలు తెలిపారు. విజయవాడ మరియు తిరుపతిలో 2 పాస్పోర్ట్ సేవా కేంద్రాలు (సి ఎస్ కే) మరియు 13 పోస్టాఫీసు పాస్పోర్ట్ సేవా కేంద్రాలు (పి ఓ పి ఎస్ కే) దీని అధికార పరిధిలోకి వస్తాయి.

**పాస్పోర్ట్ సేవా దివస్:**

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎం ఈ ఎ) 12వ పాస్పోర్ట్ సేవా దివస్ని 24 జూన్ 1967న పాస్పోర్టల చట్టం అమలుకు గుర్తుగా 24 జూన్ 2024న జ్ఞాపకం చేసుకుంది. దీనికి అనుగుణంగా, 22న 3 రోజుల ప్రాంతీయ పాస్పోర్ట్ అధికారుల (ఆర్ పి ఓ) కాన్ఫరెన్సు ఢిల్లీలో జూన్ 22-24 నిర్వహించడం జరిగింది.

పాస్పోర్ట్ సేవా దివస్ విదేశాంగ మంత్రి తన సందేశంలో 2023లో పౌరులకు మంత్రిత్వ శాఖ 1.65 కోట్ల పాస్పోర్ట్ సంబంధిత సేవలను అందించిన పాస్పోర్ట్ మరియు సంబంధిత సేవలలో దాదాపు 15% మెచ్చుకోదగిన వార్షిక వృద్ధిని డా. ఎస్. జైశంకర్ ప్రశంసించారు. పౌరుల అనుభవాన్ని మరింత మెరుగుపరిచేందుకు సరికొత్త టెక్నాలజీల శక్తిని ఉపయోగించడాన్ని కూడా ఆయన తెలియజేసారు. పాస్పోర్ట్ డెలివరీ కార్యక్రమం భారత ప్రభుత్వం యొక్క సమర్థవంతమైన సేవా డెలివరీ యొక్క అత్యంత విజయవంతమైన మరియు బాగా ప్రశంసించబడిన మోడల్లలో ఒకటిగా ఆయన ప్రశంసించారు.

## విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి



**న్యూఢిల్లీ:** అమరావతి...వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను లాభాల బాటలోకి తీసుకుని వచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ బిజెపి శాఖ నడుంకట్టింది.

ఢిల్లీలో ఎపి బిజెపి పావులు కదిపింది. ఈమేరకు ఒక యాక్షన్ ప్లాన్ ను తయారు చేసి కేబినెట్ మంత్రి కుమార స్వామి తో ఢిల్లీలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి నాయకత్వంలో బిజెపి ప్రతినిధి బృందం సమావేశమైంది. గతంలో ఇచ్చిన వినతులు ఆధారంగా కుమార స్వామి అధికార యంత్రాంగంతో చర్చలు జరిపిన విషయాన్ని కుమార స్వామి బిజెపి నేతలకు వివరించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ఆంధ్రుల హక్కు అనే ఉద్యమంలో నుండి వచ్చిన ఒక భారీ పరిశ్రమ అందువల్ల ఆంధ్రుల సెంటిమెంట్ ను గౌరవిస్తు నిర్ణయం ఉండాలన్న విషయాన్ని మంత్రి వద్ద ప్రస్తావిస్తు

(మిగతా 2లో)

## మాదకద్రవ్యాల వ్యతిరేక దినం సందర్భంగా అవేర్నస్ మార్చ్






**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ డాక్టర్.ఏ.రవి శంకర్, ఆధ్వర్యంలో బుధవారం ఆర్.కే బీచ్ నందు నగర పోలీసులు నిర్వహించిన అవేర్నెస్ మార్చ్ నందు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కాళీమాత మందిరం నుండి వై.ఎం.సి.ఏ వరకూ నిర్వహించిన ఈ అవేర్నెస్ మార్చ్ ప్రారంభ కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ తో పాటుగా అడిషనల్ కలెక్టర్ (ఇంచార్జి మయూర్ అశోక్, , టి.డి.పి రాష్ట్ర అధ్యక్షులు,గాజువాక శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్. కే.ఫక్కీరప్ప, ,డి.సి.పి(క్రైమ్స్) పి.వెంకట రత్నం ,డా ఎస్.విజయ్ కుమార్, ఏ.డి(డ్రగ్స్) నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా పోలీసులు, హోం గార్డ్స్, పలు కళాశాల విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముఖ్య అతిథి, రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ హోం మంత్రి గా ఛార్జ్ తీసుకున్న మరుక్షణం నుండి రాష్ట్రంలో గంజాయి ఇతర డ్రగ్స్ సమూలముగా లేకుండా చేయాలనీ అడుగులు వేస్తున్నానని, విశాఖను అద్భుత నగరం గా అభివర్ణిస్తారనీ, అటువంటి విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేద్దామని, అది పోలీసులతో పాటుగా ప్రతీ వ్యక్తి, విద్యార్థి యువత, ప్రజలందరూ అందరం తమ వంతుగా సహకరించి, పోలీసులకు టోల్ ఫ్రీ నెంబర్ 14500 ద్వారా తగు సమాచారం ఇవ్వాలని తెలిపారు, విద్యార్థి దశ నుండే యువతకు డ్రగ్స్ దుష్పరిణామాలు పట్ల పూర్తి అవగాహన చేయాలని యువత,విద్యార్థులు వీటికి దూరంగా ఉంటూ వారి భవితకు బంగారు బాటలు వేసుకోవాలని, ఇప్పటికే డ్రగ్స్ నియంత్రణకు 100 రోజుల సత్వర ప్రణాళిక అమలు చేశామని

(మిగతా 2లో)

## పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, ప్రధాని మోదీ మధ్య ఆసక్తికర సన్నివేశం



పార్లమెంట్‌లో లోక్‌సభ స్పీకర్ ఎన్నిక సందర్భంగా ప్రధాని మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మధ్య ఆసక్తికర సన్నివేశం చోటు చేసుకుంది. 18వ లోక్‌సభ స్పీకర్‌గా ఎన్నికైన ఓం బిర్లాకు స్వాగతం పలుకుతూ మోదీ, రాహుల్ గాంధీ కరచాలనం చేసుకున్నారు. ఇక లోక్ సభలో ఇండియా కూటమి తరఫున విపక్ష నేతగా రాహుల్ గాంధీ ఎన్నికైన విషయం తెలిసిందే.

దీంతో పార్లమెంట్‌లో ఆయన స్పెషల్ ఎట్రాక్షన్‌గా మారారు. మొన్నటి వరకు గుబురు గడ్డంతో కనిపించిన ఆయన ట్రిమ్ చేయించి కొత్తగా కనిపిస్తున్నారు. ఎంపీగా ప్రమాణస్వీకారానికి కూడా టీషర్ట్ ధరించి వచ్చిన రాహుల్.. ఈరోజు ట్రెడిషనల్ పొలిటిషియన్ గెటప్‌లో ఆకట్టుకున్నారు. తెల్లటి కుర్తాపైజామాలో వచ్చిన ఆయనను కాంగ్రెస్ ఎంపీలతో పాటు, మిగతా పార్టీల నాయకులు కూడా ఆసక్తిగా గమనించారు.

ఇక ప్రతిపక్ష నాయకుడిగా బాధ్యతలు స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్న రాహుల్ గాంధీ ఈ కీలక పదవిలో గాంధీ కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తున్నారు. ఆయన తల్లి సోనియా గాంధీ 1999 నుండి 2004 వరకు ఈ పదవిలో కొనసాగారు. అలాగే ఆయన తండ్రి రాజీవ్ గాంధీ 1989 నుండి 1990 వరకు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నారు.

**కొత్త స్పీకర్ ఓం బిర్లాకు ఇరువురు నేతల అభినందనలు**

"ఈ కుర్చీకి మీరు తిరిగి ఎన్నికైనందుకు మిమ్మల్ని అభినందిస్తున్నాను" అని ఓం బిర్లాకు మోదీ తెలిపారు.

(మిగతా 2లో)

# గోవాడలో నేను బడికి పోతా ర్యాలీ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం మండలం గోవాడ గ్రామంలో విద్యాసంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో బడి ఈడు పిల్లలను బడిలో చేర్చాలని, మధ్యలో బడి మానేసిన వారిని తిరిగి బడికి పంపించాలని కోరుతూ బుధవారం చోడవరం మండలం గోవాడ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు జయలక్ష్మి, కే సింహాచలం మాట్లాడుతూ 6 నుంచి 14 ఏళ్ల లోపు గల పిల్లలను బడిలో చేర్పించాలన బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండాలన్నారు. వివిధ పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# పెండింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి - ఎంపీపీ వాసురాజు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** మండలం లో వివిధ గ్రామాలలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిషత్ అధ్యక్షులు దంతులూరి వాసురాజు అధికారులను కోరారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరం లో బుధవారం జరిగిన మండల సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారులు పెండింగ్ పనులు చెపట్టేటప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని సూచించారు. జల జీవన్ మిషన్ లో భాగం గా మంచి నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో మంచి నీటి ట్యాంక్ నిర్మాణం పై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన దరిమిలా మండలం లో కొత్త పనులు చేపట్టెందుకు నిధులు రాబట్టుటకు అధికారులు కృషి చేయాలని కోరారు. మండల విద్యాశాఖాధికారిణి శివరాణి మాట్లాడుతూ మండలం ప్రభుత్వ పాఠశాలలకు 65 శాతం మేర పుస్తకాల పంపిణి కార్యక్రమం పూర్తయ్యిందని అన్నారు.సమావేశం లో వైస్ ఎంపీపీ లు బంగారు నాయుడు, దుర్గాలమ్మ,మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాలలో మత్తు పదార్థాలపై అవగాహన



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్సవ అవగాహన ర్యాలీ.

అంతర్జాతీయ మత్తు పదార్థాల దినోత్సవ అవగాహన ర్యాలీ కార్యక్రమ ప్రారంభోత్సవాన్ని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్, స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్సై సూర్యనారాయణ గారు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి కిరణ్ కుమార్ గారు మాట్లాడుతూ విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లేనియెడల వారు జీవితాన్ని నాశనం చేసుకున్న ఆరవతారని తెలియజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చోడవరం చుట్టుపక్కల విద్యార్థులు ఈ మత్తుపదార్థాలకు బానిసలు వారు కడు జాగ్రత్త వహించాలని తెలియజేశారు. అదే ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐ కిరణ్ మహేశ్వరి గారి మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని లేనియెడల వారి జీవితం పాడుతుందని తెలియజేశారు. స్థానిక ఎస్సై సూర్యనారాయణ గారు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ ఎస్ఐ అప్పారావు గారు, ఏఎస్ఐ శ్యామల కుమారి గారు, ఈ కార్యక్రమానికి స్థానిక ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ వి రత్న భారతి, డి మాల్యాద్రి శ్రీమతి పిచ్చమ్మ కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు అధ్యాపక బృందం ఇతర సిబ్బంది ర్యాలీ కార్య క్రమంలో పాల్గొని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ దిగ్విజయం చేశారు. కళాశాల సీనియర్ అధ్యా పకులు హెచ్ సుధీర్, ఎస్ఎం రఫుద్దీన్, ఐవివి సత్యవతి, డాక్టర్ సూర్యవతి డాక్టర్ సిహెచ్ జ్యోతి, డాక్టర్ లక్ష్మీ మంగమ్మ వెన్నెల అప్పలనాయుడు, డాక్టర్ ఎస్ మల్లిబాబు, డాక్టర్ టి రాధాకృష్ణ, డాక్టర్ ఏ కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరగాలి



**విజయనగరం:** జిల్లాలో ఇకపై ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీ స్త్రీల ప్రసవాలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో శత శాతం ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరగాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు స్పష్టం చేసారు. జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా ప్రభుత్వ శాఖల సమీక్షను వైద్య ఆరోగ్య శాఖతో కలెక్టర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, పి.హెచ్.సి.ల్లో జరుగుతున్న ప్రసవాలపై ఆరా తీసారు. జిల్లాలోని ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనూ ఇకపై ప్రసవాలు జరగాలని స్పష్టం చేసారు. జిల్లాలోని పది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఒక్క ప్రసవం కుడా ఆసుపత్రిలో జరగలేదని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా.భాస్కర్ రావు వివరించగా ఆయా పి.హెచ్.సి.ల్లో రానున్న రోజుల్లో ప్రసవాలు జరిగేలా చర్యలు చేపట్టాలని లేని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేసారు. నిర్మాణం పూర్తయిన పి.హెచ్.సి.భవనాలను వినియోగంలోకి తీసుకు రావాలని డి.ఎం.హెచ్.ఓ.ను ఆదేశించారు.

జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఖాళీగా వున్నా వైద్యాధికారుల పోస్టులను వెంటనే భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మందుల లభ్యత గురించి తెలుసుకున్నారు. అవసరమైన మేరకు మందులు అన్ని ఆసుపత్రుల్లో అందుబాటులో వున్నట్టు డి.ఎం.హెచ్.ఓ. తెలిపారు.

జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రిలో సమస్యలపై జిల్లా కలెక్టర్ ఆరా తీసారు. ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ విభాగంలో వసతులు లేనట్లు తెలుస్తోందని ఆ విభాగాన్ని అవసరాలకు తగ్గట్టు విస్తరించేందుకు జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచనల మేరకు ప్రతిపాదనలు రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా టెస్టింగ్ కు అదనంగా మరో లాబొరేటరీ ని ఏర్పాటు కోసం ప్రతిపాదనలు చేయాలని ఆసుపత్రి సూపరింటడెంట్ డా.అప్పలనాయుడుకు చెప్పారు. జి.జి.హెచ్.లో పడకల కొరత వుందని సూపరింటడెంట్ వివరించారు. ఆసుపత్రి సలహా కమిటి సమావేశం నిర్వహించి ప్రతిపాదనలు చేయాలని కలెక్టర్ సూచించారు.

సమావేశంలో డి.సి.హెచ్.ఎస్. డా.గౌరీశంకర్, ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.



పంచాంగం

| గురువారం 27-06-2024<br>క్రోధి నామ సంవత్సరము<br>ఉత్తరాయణం, గ్రీష్మఋతువు<br>జ్యేష్ఠమాసం | |
|---|---|
| తిథి | : బ. షష్ఠి రా. 08.31 |
| నక్షత్రం | : శతభిషం ప. 02.13 |
| వర్జ్యం | : ఉ. 11.27 ల 12.55 |

**జీ తెలుగు అందిస్తున్న వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ ఊరు పేరు భైరవకోన, ఈ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు..**




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జీ తెలుగు ఈ ఆదివారం మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్ తో మీ ముందుకు రాబోతోంది, ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన జూన్ 30, ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు మీ జీ తెలుగులో ప్రదర్శన కానుంది.

'ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు అయితే, ఈ ఇద్దరితో పాటు గీత (కావ్య థాపర్) కూడా ఆ ఉళ్ళోకి వస్తుంది. ఇంతకీ, ఆ భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి ?, అక్కడ కనిపించే మనుషులు ఎవరు? గరుడ పురాణంలో కనపడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి? అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే!.

ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైంది. విఐ ఆనంద్ దర్శకత్వం వహించిన ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషించగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## కుప్పం అభివృద్ధికి సమగ్ర యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయండి

గంటల తర్వాత సమావేశాలు వద్దని మంత్రులకు ఇప్పటికే సూచించినట్లు చెప్పారు. అధికారుల కూడా వేగంగా రియాక్ట్ కావాలని... ఎఫెక్టివ్‌గా కార్యక్రమాలు ఉండాలని సూచించారు.

**కుప్పం అతిథి గృహంలో సమావేశం**

కుప్పం అతిథి గృహంలో చిత్తూరు జిల్లా, నియోజకవర్గ అధికారులతో బుధవారం సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో అమలు చేయబోయే ప్రణాళికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కుప్పం సమగ్ర అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు. తన ప్రాధాన్యం, ఆలోచనలు, నిర్ణయాలకు అనుగుణంగా అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ... కుప్పంలో రౌడీయిజం, హింస, గంజాయి, అక్రమాలు ఎట్టి పరిస్థితుల్లో కనిపించకూడదన్నారు. రాజకీయ ప్రోద్బలంతో పెట్టిన తప్పుడు రౌడీ షీట్లు ఎత్తి వేయాలన్నారు. రౌడీయిజం చేసేవారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు.

గత 5 ఏళ్లు అధికారులు మనసు చంపుకుని పని చేశారన్నారు. వైసీపీ నేతల పైశాచిక ఆనందానికి కొందరు అధికారులు సహకరించారని ఆవేదన వ్యక్తం చేశారు. తన సొంత నియోజకవర్గానికే తాను రాలేని... మాట్లాడలేని పరిస్థితులు కల్పించారన్నారు. 2019 వరకు ఒక్క కేసు లేని తనపై హత్యాయత్నం కేసు పెట్టారన్నారు. గత ఐదేళ్లలో ఎన్నో అక్రమ కేసులు పెట్టారన్నారు. ప్రభుత్వ వ్యవస్థలను నాశనం చేశారని... ఇది తనను బాధించిందన్నారు. కుప్పంలో మళ్లీ ప్రశాంతమైన వాతావరణం రావాలని ఆకాంక్షించారు.

**ప్రణాళికలు సిద్ధం చేయండి... మార్పు కనిపించాలి**

'నియోజకవర్గంలో కొన్ని సమస్యలు సవాళ్లుగా మారాయన్నారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా ఇంటింటికీ తాగునీరివ్వడంతో పాటు, హంద్రీనీవా కాల్వ పనులు పూర్తి చేయడానికి ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. వ్యవసాయంలో మెరుగైన విధానాలు తీసుకురావాలన్నారు. డైరీ, మిల్క్, సిల్క్, హనీ ఉత్పత్తులకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కుప్పంకు ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలు తెస్తామన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థల ద్వారా కుప్పంను ఎడ్యుకేషన్ హబ్‌గా చేస్తామన్నారు. యువతలో నైపుణ్యాన్ని లెక్కించేందుకు, అవకాశాలు కల్పించేందుకు, వారిలో నైపుణ్యం పెంచేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తామన్నారు. రైతులకు సబ్సిడీలు అందించడంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రతి శాఖ నుంచి పక్కా ప్రణాళికతో రావాలని..... నెలల వ్యవధిలోనే కుప్పంలో మార్పు చూపించాలన్నారు.

## రోడ్లు సరిగా లేకపోతే.. టోల్ వసూలు చేయొద్దు

అలస్యం కాకుండా చూడాలని నేషనల్ హైవే ఫీల్డ్ ఆఫీసర్లకు సూచించారు.

శాటిలైట్ ఆధారిత టోల్ ఛార్జీల వసూలు విధానాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభించనున్నట్లు గడ్కరీ తెలిపారు. తొలి దశలో 5 వేల కిలోమీటర్ల రహదారులపై ఈ టోల్ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. తొలుత కమర్షియల్ వాహనాలకు ఒక లేన్‌లో అనుమతిస్తారు. టోల్ వసూలుకు కీలకమైన వెహికల్ ట్రాకర్ సిస్టమ్ యూనిట్‌ను ఆయా వాహనాల్లో అమర్చాల్సి ఉంటుంది. ఈ వ్యవస్థ అందుబాటులోకి వస్తే వాహనాలు టోల్ ప్లాజాల వద్ద ఆగాల్సిన అవసరం ఉండదు. దశలవారీగా ఈ విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నారు. ఈ విధానం వల్ల ప్రభుత్వానికి రూ.10వేల కోట్లు అదనపు ఆదాయం సమకూరనుందని గడ్కరీ తెలిపారు.

## వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు

149 ఐపీసీ కింద రెంటచింతల పీఎస్‌లో కేసు నమోదైంది. తనను చంపేయాలని పిన్నెల్లి వైకాపా శ్రేణుల్ని ఉసిగొల్పినట్టు శేషగిరిరావు ఫిర్యాదు చేశారు. ఈకేసులో రామకృష్ణారెడ్డిని ఏ-1గా చేర్చారు. దాడి చేసిన ఎమ్మెల్యే అనుచరులు చింతా సుబ్బారావు, మరికొందరిని కేసులో చేర్చారు.

మే 14న పిన్నెల్లి, ఆయన తమ్ముడు వెంకట్రామిరెడ్డి అనుచరులతో కలిసి కారంపూడిలో అలజడి సృష్టించారు. రౌడీమూకలతో తెదేపా కార్యాలయంపై దాడిచేశారు. తెదేపా సానుభూతిపరులపై దాడులు చేస్తూ ఆస్తుల విధ్వంసానికి పాల్పడ్డారు. అడ్డుకోబోయిన సీఐ నారాయణస్వామిపై దాడిచేయడంతో ఆయన గాయపడ్డారు. దీనిపై వీఆర్వో ఫిర్యాదు మేరకు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి మరికొందరిపై సెక్షన్ 307, 332, 143, 147, 324, 149 కింద కేసు నమోదుచేశారు. ఈ కేసులకు సంబంధించి తనను అరెస్టు చేస్తారనే భయంతో పిన్నెల్లి అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. ఆ తర్వాత హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా జూన్ 4వరకూ అరెస్టు వద్దని ఆదేశించింది.

జూన్ 4న ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఏజెంట్ల నియామకానికి ఇబ్బంది లేకుండా ఆయనకు అరెస్ట్ నుంచి మినహాయింపు ఇచ్చింది. అయితే నంబూరి శేషగిరిరావు దీనిపై సుప్రింకోర్టులో పిటిషన్ వేశారు. పిన్నెల్లిని అరెస్టు చేయకపోవటంపై సుప్రింకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైకోర్టు వెంటనే తగిన ఆదేశాలు ఇవ్వాలని చెప్పింది. హైకోర్టులో పిన్నెల్లి బెయిల్ పిటిషన్ ఆ తర్వాత విచారణకు వచ్చినా తీర్పు రిజర్వ్ చేసి ఉంచారు. బుధవారం బెయిల్ పిటిషన్లు కొట్టివేస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. నాలుగు పిటిషన్లను న్యాయస్థానం కొట్టివేయడంతో పిన్నెల్లిని పోలీసులు అరెస్టు చేసి ఎస్పీ కార్యాలయానికి తరలించారు.

## అధైర్యపడొద్దు అండగా ఉంటా..

త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరి వద్ద నుంచి వినతిపత్రాలు స్వీకరించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందిని ఆదేశించారు.

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తాం**

మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ సభ్యుల గౌరవ వేతనాలు పెంచాలని మంగళగిరి నియోజకవర్గం పెదవడ్లపూడి ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న కార్మికులు నారా లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం తమకు నెలకు రూ.3 వేల గౌరవ వేతనం ఇస్తున్నారని, దీనిని రూ.5వేల నుంచి రూ.10వేలకు పెంచాలని కోరారు. పాఠశాలల్లో అదనంగా రాగిజావ, కోడిగుడ్లు ఉడకబెట్టేందుకు ఎలాంటి అదనపు వేతనం ఇవ్వడం లేదని తెలిపారు. అందుకయ్యే గ్యాస్ కూడా తమ జీతం డబ్బుల నుంచే ఖర్చుపెట్టుకుని విద్యార్థులకు అందిస్తున్నామని వాపోయారు. జీతాలు సక్రమంగా అందడం లేదని, పని ఒత్తిడి కూడా అధికంగా ఉందని లోకేశ్ దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తామని తెలిపారు. మధ్యాహ్న భోజనంలో ప్రస్తుతం విద్యార్థులకు అందించే మెనూను అడిగి తెలుసుకున్నారు. మెనూ ఏవిధంగా ఉంటే విద్యార్థులు ఇష్టపడతారో వివరాలు ఇవ్వాలని తనను కలిసిన కార్మికులను కోరారు.

**దివ్యాంగ పింఛన్ అందించాలని వినతి**

దివ్యాంగులమైన తమకు పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరి మండలం చినకాకానికి చెందిన మంచాల సీతారామయ్య, ఓబులమ్మ దంపతులు లోకేశ్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. స్వర్ణకార చేతివృత్తిపై జీవనం సాగించే తాను అనారోగ్యానికి గురై ఇంటికే పరిమితం అయ్యానని, పింఛన్ మంజూరు చేయించి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బుట్టా పానకాలు కోరారు. విదేశాల్లో ఎంబీబీఎస్ చదువుతున్న తన కుమార్తెకు విదేశీ విద్య పథకం ద్వారా ఆర్థికసాయం అందించాలని ఉండవల్లికి చెందిన ఆలపాటి సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. దివ్యాంగుడైన తనకు నాలుగు చక్రాల ద్విచక్రవాహనం ఇప్పించి ఆదుకోవాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన ఎస్.రమేష్ విన్నవించారు. మంగళగిరి పట్టణంలో ఆశా కార్యకర్తలుగా పనిచేస్తున్న తమకు పనికి తగిన జీతం ఇవ్వాలని, పని ఒత్తిడి తగ్గించాలని, సెలవులు మంజూరు చేయించాలని కోరారు. ఆయా సమస్యలను పరిష్కరిస్తానని లోకేశ్ వారికి హామీ ఇచ్చారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం సప్లిమెంటరీ ఫలితాలు విడుదల

సంగతి తెలిసిందే.

ఇప్పటికే ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ సప్లిమెంటరీ ఫలితాలను జూన్ 18న విడుదల చేశారు. మొత్తం 1,27,190 మంది (జనరల్, ఒకేషనల్ కలిపి) ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు హాజరు కాగా.. వీరిలో 74,868 మంది అంటే 59 శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్లు విద్యాశాఖ వెల్లడించింది. జనరల్ కేటగిరీలో 59 శాతం, ఒకేషనల్‌లో 57 శాతం మంది చొప్పున పాసయ్యారు. ఫలితాల ప్రకటన అనంతరం సమాధాన పత్రాల రీ-వెరిఫికేషన్ కోసం జూన్ 20 నుంచి 24 వరకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది.

నేటి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫలితాల విడుదల సందర్భంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులు కూడా సమాధాన పత్రాల రీ-వెరిఫికేషన్‌కు ఇంటర్ బోర్డు అవకాశం ఇచ్చింది. రీ-వెరిఫికేషన్‌కు ఒక్కో సబ్జెక్టుకు రూ.1000 చొప్పున ఫీజు చెల్లించవల్సి ఉంటుంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనుంది.

## విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయండి

స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహిస్తు లాభాల బాటలో కి తీసుకుని వచ్చే కోణంలో మాత్రమే విధానాలు ఉండాలన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావనకు తెస్తు కేంద్రమంత్రి కుమార స్వామి తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు .స్టీల్ ప్లాంట్ ను పూర్వ వైభవం తీసుకుని వచ్చేందుకు అవసరమైన అన్ని విషయాలను పరిగణలోకి తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమార స్వామి సానుకూలంగా స్పందిస్తు అధికారులతో కూలంకుషంగా చర్చలు జరిపిన తరువాత ఇదేవిషయం పై రెండుమాసాల్లో మరోమారు ఇదేవిధంగా ఒక సమావేశం నిర్వహించుకుందామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి కి హామీ ఇచ్చారు. లిఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి బిజెపి ఎంపి సిఎం రమేష్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథరాజులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.లి ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ విషయంలో ఒక వినతి పత్రాన్ని సమర్పించారు

## విద్యార్థి దశ నుండే యువతకు డ్రగ్స్ దుష్పరిణామాల పట్ల అవగాహన కల్పించాలి

తెలిపారు.అనంతరం అవేర్నెస్ మార్చ్ చేయబోవు సుమారు 1000 మందితో గౌరవ హెూం మంత్రివర్యులు అందరూ మాదకద్రవ్యాలకు దూరముగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించి, జెండా ఊపి అవేర్నెస్ మార్చ్ ప్రారంభించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ఏ.రవి శంకర్, ఆధ్వర్యంలో ఆర్.కే బీచ్ నందు నగర పోలీసులు అవేర్నెస్ మార్చ్ విజయవంతంగా ముగిసింది.

## పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ, ప్రధాని మోదీ మధ్య ఆసక్తికర సన్నివేశం

ఈ సందర్భంగా రాబోయే ఐదేళ్లలో బిర్లా నాయకత్వంపై ప్రధాని ఆశావాదాన్ని వ్యక్తం చేశారు. బిర్లా స్నేహపూర్వక ప్రవర్తనను ఆయన మెచ్చుకున్నారు. ఇది సభలో సానుకూల వాతావరణాన్ని పెంపొందిస్తుందని నమ్ముతున్నట్లు ప్రధాని మోదీ పేర్కొన్నారు.

"మొత్తం ప్రతిపక్షం, భారత కూటమి తరపున అభినందనలు" అని రాహుల్ గాంధీ అన్నారు. ఈ సందర్భంగా పార్లమెంటులో ప్రజల అంతిమ గొంతుకగా బిర్లా పాత్రను కాంగ్రెస్ నేత అభివర్ణించారు.

విశాఖ సమాచారమ్

గురువారం 27-06-2024

# సమస్య

ఏదైనా గ్రామంలోకి వెళ్లి ఒక రైతుని 'మీకు ఎదురవుతున్న ప్రధాన సమస్య ఏమిట'ని అడగండి.

వ్యవసాయానికి కూలీలు దొరకడం లేదు అంటారు.

పట్టణంలోకి వెళ్లి ఒక హొటల్ యజమానిని అడగండి. కుక్స్, వెయిటర్స్, ఫ్రంట్ ఆఫీస్ పనులు చేయడానికి సరైన వ్యక్తులు దొరకడం లేదు అంటారు.

''అసలు ఈశాన్య భారతదేశం వారు ఉండబట్టి సరిపోయింది. లేకపాతే పెద్ద క్రైసిస్ వచ్చివుండేది!'' అని ఒక హొటల్ యజమాని అంటున్నాడు.

భవన నిర్మాణ దారుణ్ని అడగండి 'ప్లంబర్లు, ఫిట్టర్లు మొదలైన వారు దొరకడం లేదు!' అంటారు.

మారిషస్ వాళ్ళకు అక్కడ 'పురోహితుడు, కుక్ కావాలి, దొరకడం లేదు సాయం చెయ్యండి!' అని వారు అడుగుతున్నారు. ఒక పక్క దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా వుంది అంటున్నారు.

మరోపక్క అన్ని రంగాల్లో సరైన నైపుణ్యం ఉన్న వ్యక్తులు దొరకడంలేదు అని ఆయా రంగాల్లో నిపుణులు చెబుతున్నారు. ఈ వైరుధ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి?

హొటల్స్ లో దోశ మాస్టర్ కు ఇరవై ముప్పై వేలు ప్రారంభ జీతం వుంది.

అదే ఇంజనీర్ లు పది వేల జీతానికి కూడా క్యూలో నిల్చుంటున్నారు. సమస్య ఎక్కడ వుంది అంటే అందరికి వైట్ కాలర్ జాబ్ లే కావాలి. జీతం ఎక్కువ వస్తుంది అని కాదు.

చాలా సెమి స్కిల్డ్ జాబ్స్ కు రెండు మూడు రెట్లు ఎక్కువ జీతం వస్తుంది.

ఈరోజు ప్రభుత్వ టీచర్ ప్రారంభ జీతం దాదాపు 50 వేలు. అదే పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసిన డాక్టర్ ట సర్జన్‌కు జీతం నలభై వేలు. మన వారు ఒక్కో జాబ్ కు ఒక్కో సోషల్ స్టేటస్ అంటగట్టేసారు. ఇంజనీర్ డాక్టర్ అంటే గొప్ప అని టీచర్ అంటే ఏదో పనికి రాని జాబ్ అని.

ప్లంబర్, ఫిట్టర్ లాంటి పనులు చేస్తున్నాను అంటే పెళ్లికి అమ్మాయి కూడా దొరకని పరిస్థితి.

అంతెందుకు పురోహిత్యం చేసే వారికి విదేశాల్లో చాల డిమాండ్ వుంది. అయినా పురోహిత్యపు పెళ్లికొడుకు అంటే పెళ్ళికి అమ్మాయిలు ముందుకు రాని స్థితి.

కంప్యూటర్ ఇంజనీర్ అని చెప్పుకొంటూ ఆరు నెలలుగా జీతాలు ఇవ్వక పోయినా కేవలం ప్రెస్టేజ్ కోసం పని చేసేవారు వున్నారు.

అదే. హొటల్ లో కుక్ గా వెయిటర్ గా చెయ్యమంటే నామోషీ. తలతీసినట్టు ఫీల్ అవుతారు.

ఇదే మనవారు అమెరికాకు వెళితే అక్కడ హొటల్ లో పనిచెయ్యడానికి సిద్ధపడుతారు.

అంటే ఇక్కడ మారాల్సింది సామజిక దృక్పధం.

దొంగతనం, అడుక్కోవడం తప్ప ఏ పని చేసినా తప్పులేదు. అన్ని పనులు గొప్పవే.

మీ మనసుకు నచ్చిన ఫీల్డ్ ఎంచుకోండి.

అతిచిన్న ఉద్యోగమైనా పరవాలేదు. చేతినిండా పని ఉండాలి, ఎంతో కొంత ఆదాయం ఉండాలి.

చేస్తున్న పనిపై మనసు లగ్నం చెయ్యాలి. అంచెలంచెలుగా ఎదగాలి.

పదిమందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలి. పాన్ డబ్బా పెట్టుకొన్నా పరవా లేదు. కర్రీ షాప్ పెట్టుకొన్నా పరవా లేదు... "మీరే రాజు... మీరే మంత్రి..." డిప్రెషన్ శుద్ధ అనవసరం.

ఆత్మ విశ్వాసం, కృషి, పట్టుదల, మారిన పరిస్థితులకు అనుగుణంగా మారడం ... కావలసింది ఇది.!

# భీమవరపు కుటుంబాన్ని పరామర్శించిన మజ్జి శ్రీనివాసరావు



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): ఇటీవల కాలంలో పార్వతీపురం మన్యం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు అయిన భీమవరపు కృష్ణమూర్తి అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) నేడు పార్వతీపురం విచ్చేయగా స్థానిక మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు సారధ్యంలో నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అంతా కలసి జడ్పీ చైర్మన్ కి క్యాంప్ కార్యాలయంలో సాదర స్వాగతం పలకగా ఆయన పార్టీ కేడర్ అందరినీ ఆప్యాయంగా పలకరించి వారితో కాసేపు సమయం గడిపి యోగ క్షేమాలు తెలుస్కుని అందరూ ధైర్యంగా ముందుకు సాగాలని సూచించారు. అనంతరం అక్కడి నుంచి పార్వతీపురం మండలం ములగ గ్రామానికి వెళ్లి దివంగత నాయకులు భీమవరపు కృష్ణమూర్తి చిత్ర పఠానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియచేస్తూ ఒక మంచి నాయకుణ్ణి పార్టీ కోల్పోయింది అని విచారం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు అలజంగి జోగారావు , ఏస్ జయమణి, మండలాల, పట్టణ పార్టీ అధ్యక్షులు బొమ్మి రమేష్, కొండపల్లి బాలకృష్ణ, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జడ్పీటిషి, మండల, పట్టణ ప్రజా ప్రతినిదులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28 న షణ్ముఖ సుబ్రహ్మణ్యస్వామి ఆలయ వార్షికోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక పెద్ద బజారు వద్ద గల శ్రీ షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయప్రధమ వార్షికోత్సవం ను ఈ నెల 28 న నిర్వహించనున్నట్లు ఆలయ అనూచన అర్చకులు వంశీ మోహన చెన్న కృష్ణమాచార్యులు తెలిపారు. స్థానికం గా బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ స్థానిక సీతారామ లక్ష్మణ సహిత దాసాంజనేయ స్వామి ఆలయం కు అనుబంధం గా ఉన్న షణ్ముఖ సుబ్రహ్మణ్య స్వామి ఆలయం కు ప్రతి రోజు అనేక మంది భక్తులు వచ్చి పూజలు చేసి దర్శించుకొంటున్నారని అలాగే 23-05-1937లో ప్రతిష్టించిన స్వామి వారి గుడి గోపురం ప్రస్తుతం జీర్ణోద్ధరణ స్థితి లో ఉందని, కావున భక్తులు, దాతలు స్పందించి గుడి గోపురం పునరుద్ధరణ కు సహకరించాలని ఆయన కోరారు.

# విశ్వహిందూ పరిషత్ నియోజక వర్గ ప్రఖండ అధ్యక్షునిగా గా జెయస్‌ఎన్ రెడ్డి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విశ్వహిందూ పరిషత్ భీమిలి నియోజక వర్గ ప్రఖండ అధ్యక్షునిగా గా తగరపువలస కు చెందిన జీరు సత్యన్నారాయణ రెడ్డి ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. స్థానిక తగరపువలస పరిధి సంతపేట రామాలయ ప్రాంగణం లో మంగళవారం రాత్రి విశ్వహిందూ పరిషత్ సాధారణ సమావేశం జరిగింది. విహెచ్ పి విశాఖజిల్లా కార్యదర్శి గాడు వెంకట నారాయణ ఆధ్వర్యంలో జరిగినఎన్నికలో నియోజకవర్గ ఉపాధ్యక్షునిగా జోగా రాజారావు,కార్యదర్శి గా చిల్ల వెంకట రమణ,భజరంగ్ దళ్ కన్వీనర్ గా కనకల అప్పలరాజు, మాతృశక్తి విభాగ ప్రతినిధిగా బోని శారదా, సత్సంగం ప్రతినిధిగా ఐనాడ హరనాధ్, కోశాధికారి గా బోనిలమురళీ శ్రీనివాసరావులను సభ్యులు ఏకగ్రీవం గా ఎన్నికయ్యారు. కార్యక్రమం కు ముఖ్య అతిధిగా హాజరైన విహెచ్ పి జిల్లా అధ్యక్షులు కందర్ప విశ్వనాధం మాట్లాడుతూ అనాదిగా వస్తున్న హిందూ వ్యవస్థలో నేడు పాశ్చాత్య సంస్కృతి ప్రభావం తో నేడు హిందూ వ్యవస్థ గతి తప్పుతున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. భారత జాతికి మూల స్థంభం అయినా హిందూ సంస్కృతిని పునరుద్ధరించి పరిరక్షించడం వల్ల విదేశీ దాడులు నివారణ, గో హత్యల నివారణలను అరికట్టి హిందూ జాతిని జాగృతం చేయాలని ఆయన నూతన కమిటీ ని సభ్యులను కోరారు. భీమిలి అధ్యక్షులు జీరు సత్యన్నారాయణ రెడ్డి( బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు) మాట్లాడుతూ భీమిలి ప్రాంతం లో పలు చోట్ల గోహత్యలు జరుగుతున్న అధికారులు, పోలీస్ లు పట్టించికోవడం లేదని ఆరోపించారు. అయితే తమ ఆధ్వర్యంలో నూతన కమిటీ హిందువులను జాగృతం చేయడం తో పాటు హిందువుల ఆరాధ్యం, అధారం అయిన గోజాతిని పరిరక్షిస్తామని ఆయన స్పష్టం చేసారు.

# 117 జి ఓ ను రద్దు చేయాలి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): విద్యావ్యవ స్థను నాశనం చేసి 117 జి ఓ ను ప్రభుత్వం రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కోరారు. స్థానికం గా బుధవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకు వచ్చిన 117 జి ఓ వల్ల పాఠశాలల విలీనం వల్ల పల్లెలకు ప్రభుత్వ విద్య దూరం అయ్యిందని, దీనివల్ల విద్యా వ్యవస్థ నాశనం అయ్యిందని ఆయన ఆరోపించారు. కావున కూటమి ప్రభుత్వం జోక్యం చేసుకొని 117 జి ఓ ను రద్దు చేయాలని ఆయన కోరారు.

# పాలిటెక్నిక్ కళాశాల లో బ్యూటిషన్ డే



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల లో బుధవారం బ్యూటిషన్ డే కార్యక్రమం జరిగింది. కళాశాల ప్రిన్సిపాల్ మురళీ కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో స్కిల్ హబ్ లో శిక్షణ పొందిన 151మంది సహాయ బ్యూటీ థెరపిస్ట్ లతో పాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భం గా బ్యూటిషన్ కోర్స్ ప్రత్యేకతను వక్తలు వివరించారు. కార్యక్రమం లో స్కిల్ హబ్ సమన్వయ కర్త( సహాయ బ్యూటీ థెరపిస్ట్ )బి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రనే లక్ష్యం



పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): జిల్లాలో డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా కృషి చేద్దాం అని పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతపై మాదకద్రవ్యాలు ప్రభావం పడకుండా అరికడదాం.జిల్లాలో మాదకద్రవ్యాలు వినియోగం వలన కలిగే దుష్ప్రభావాలు గురించి జిల్లా అంతట అవగాహన ర్యాలీలు నిర్వహణ.జిల్లాలో యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అన్ని స్కూళ్లు మరియు కాలేజీల వద్ద ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం... జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్.,బుధవారం ఇంటర్నేషనల్ యాంటీ డ్రగ్ డే ను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐ.పి.ఎస్., మాదకద్రవ్యాల (డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలపై అవగాహన ర్యాలీని ప్రారంభిచారు. ఈ ర్యాలీని పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి మెయిన్ రోడ్ గుండా ఎస్ బి ఐ బ్యాంక్ వరకు నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ...కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు జిల్లా అంతట ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన ర్యాలీలు మరియు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాదకద్రవ్యాల(డ్రగ్స్) వినియోగం, వాటి దుష్ప్రభావాలను గురించి అవగాహన కలిగించడం జరిగినదన్నారు.


మాదకద్రవ్యాలు వినియోగం వలన సామాజిక, మానసిక, శారీరక అనారోగ్యాలు తలెత్తుతాయని, అందుకే దేశభవిష్యత్తును కృంగదీసే మాదకద్రవ్యాలను పకడ్బందీగా అరికడదామన్నారు. ప్రతి ఏటా జూన్ 26న మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నామన్నారు. యువతను చెడు మార్గం వైపు నడిపించే మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించిన వారి గురించి సమాచారం ఇచ్చి డ్రగ్స్ నివారణలో తమ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలియజేశారు. మాదకద్రవ్యాలు అమ్మకాలు లేదా వినియోగించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.

ఈ అవగాహన ర్యాలీలో జిల్లా ఎస్పీ గారితో పాటుగా అడిషనల్ ఎస్పీ శ్రీ డా ఓ. దిలీప్ కిరణ్ గారు, ఏ.యస్.పి శ్రీ సునీల్ షరోన్ ఐ.పి.ఎస్., గారు, పార్వతీపురం పట్టణ సి.ఐ., పి.వి.వి.ఎస్.ఎన్.కృష్ణారావు, పార్వతీపురం పట్టణ య.ఐ., బి. రవీంద్ర రాజు, ఇతర అధికారులు, సిబ్బంది మరియు కాలేజ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఈబి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం


భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భం గా భీమిలి లో బుధవారం ర్యాలీ మానవ హారం నిర్వహించబడినది. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్నప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశానుండి బస్ స్టాండ్, పెద్ద బజారు వరకు ర్యాలీ నిర్వహించి బస్ స్టాండ్ వద్ద మానవ హారం చేపట్టారు ఈ సందర్భం గా మాదక ద్రవ్యాల కు వ్యతిరేకం గా నినాదాలు చేసారు. కార్యక్రమం లో సెబ్ ఎస్ ఐ చిన్నం నాయుడు, కానిస్టేబుల్లు రమేష్ వీరభద్రరావు, వహీదా, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి లో మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం బుధవారం భీమిలి లో పలు ప్రాంతాలలో నిర్వహించ బడినది. మండల లీగల్ సర్వీసెస్ అథారటీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా విద్యా శిక్షణ సంస్థ( డైట్) లో జరిగిన కార్యక్రమం లోమాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా న్యాయవాదుల సంఘం సభ్యులు, డైట్ ఛాత్రోపాధ్యాయులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి ప్రారంభమైన ర్యాలీ గంట స్థంభం వరకు కొనసాగి అక్కడ మానవ హారం నిర్వహించారు. ఈ సందర్భం గా ర్యాలీ లో పాల్గొన్న వారు సే నో టు డ్రగ్స్ అని నినాదాలు చేసారు. అనంతరం ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి నాగేశ్వరరావు, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సౌజన్య లు మాట్లాడుతూసమాజానికి మహమ్మారి గా ఉన్న గంజాయి, కొకైన్ తదితర మత్తు పదార్ధలా వాటి జోలికి పోవద్దని విద్యార్థులను, యువతను కోరారు. కార్యక్రమం లో భీమిలి న్యాయవాదుల సంఘము అధ్యక్షులు ఎం వి పార్వతీశం, కార్యదర్శి కె ఎస్ ఎం సుధాకర్, న్యాయవాదులు పి వెంకటేష్, పిఎస్ఎల్ కె భరద్వాజ్, ఎం సునీల్, మంజుల రవికుమార్, కనకమహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంనకు 40 లక్షల విలువ చేసే గృహము విరాళంగా ఇచ్చిన గంటి కుటుంబీకులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరంలో బురుజుపేటలో వేంచేసియున్న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారికి గంటి కుటుంబీకులైన 1) గంటి కామేశ్వర రావు, 2) గంటి ప్రభాకర్, 3) గంటి అరుణ్ కుమార్, 4)కుమారి గంటి శ్యామల దేవి వార్లు పాతనగరం పల్లవారి వీధిలోగల డో.నెం. 25-5-1 కలిగిన, 83.33 చ..గ.. విస్తీర్ణములో గౌండ్ మరియు మొదటి అంతస్తు కలిగిన గృహము (సుమారు 40 లక్షలు విలువగల ఆస్తిని విరాళంగా ఇచ్చియున్నారు. గంటి లక్ష్మి నరసమ్మ గారి వారసులైన వీరంతా ఈ రోజు అనగా తేది:26-06-2024న శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం పేరున జాయింట్ సబ్ రిజిష్టార్, విశాఖపట్నం వారి కార్యాలయములో రిజిష్టర్ చేయించి ఇంటి తాళాలను కార్యనిర్వహణాధికారి పి. శ్రీనివాసులు రెడ్డికి అందజేశారు శ్రీ అమ్మవారి దేవస్థానంనకు విచ్చేయు భక్తులకు మెరుగైన సౌకర్యములు కలగ జేయుటకు సరిపడినంత స్థలము లేని కారణంగా, స్థల సేకరణ చేయుచున్న ప్రస్తుత తరుణంలో ఇంత విలువైన గృహమును విరాళ రూపంలో శ్రీ అమ్మవారికి సమర్పించడం చాలా ఆనందకరం అని శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి తెలియజేసారు. శ్రీ అమ్మవారి ఆలయ అభివృద్ధికి దాతలు భూరి విరాళములు సమర్పించి శ్రీ అమ్మవారి కృపకు పాత్రులు కావలసినదిగా శ్రీ పి. శ్రీనివాసులు రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేసారు. పై కార్యక్రమములో సహాయ కార్యనిర్వహణాధికారి శ్రీ కె. తిరుమలేశ్వర రావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఒత్తిడి వల్ల జుట్టు రాలిపోతుందని మీకు తెలుసా!

ఒత్తిడి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని మనందరికీ తెలుసు. అయితే ఇది జుట్టు రాలే సమస్యలను కూడా కలిగిస్తుందని మీకు తెలుసా? సాధారణంగా, జుట్టు రాలడం అనేది ప్రతి ఒక్కరికీ సాధారణ సమస్య. ప్రతి ఒక్క రూ కొన్నిసార్లు ఒత్తిడికి గురికావడం సాధారణం, అది పని లేదా కుటుంబం వల్ల కావచ్చు. ఆ సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రయత్నించండి. అవును, ఒత్తిడి మీ మానసిక ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది లేదా మీ నిద్ర విధానాలను ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి మీ జుట్టు ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.



మీరు జుట్టు రాలడం సమస్యను ఎదుర్కొంటుంటే, జుట్టును తిరిగి పెంచడంలో మీకు సహాయపడే కొన్ని హెూం రెమెడీస్ ఇక్కడ ఉన్నాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని తగ్గించి, జుట్టు తిరిగి పెరగాలంటే ఏం చేయాలో ఈ కథనంలో తెలుసుకోండి. ఒత్తిడి మరియు జుట్టు నష్టం జుట్టు రాలడం అనేది అనేక విధాలుగా ఒత్తిడికి సంబంధించినదని తెలిస్తే మీరు ఆశ్చర్యపోవచ్చు. ఒత్తిడి Telogen Effluvium అనే పరిస్థితిని కలిగిస్తుంది. ఇది ఒక రకమైన జుట్టు రాలడాన్ని సూచిస్తుంది. ఇది చాలా నెలలు జుట్టు రాలడానికి దారితీస్తుంది. అలోపేసియా అరేటా అలోపేసియా అరేటా అనేది తలపై మరియు శరీరంలోని ఇతర భాగాలపై జుట్టు రాలడానికి కారణమవుతుంది. ఒత్తిడి స్వయం ప్రతిరక్షక ప్రతిచర్యను ప్రేరేపిస్తుంది కాబట్టి, ఇది మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.

ఒత్తిడి కొన్ని రకాల జుట్టు రాలడాన్ని పెంచుతుంది. మీకు ఆండ్రోజెనెటిక్ అలోపేసియా (మగ లేదా ఆడ బట్టతల) లేదా పాలిసిస్టిక్ ఓవరీ సిండ్రోమ్ వంటి హార్మోన్ లేదా జన్యు సంబంధిత సమస్య ఉంటే, ఒత్తిడి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు. జుట్టును పాడు చేస్తుంది పెరిగిన ఒత్తిడి మీ జుట్టుకు హాని కలిగిస్తుంది. ఒత్తిడికి గురైనప్పుడు, మీరు మీ జుట్టును జాగ్రత్తగా చూసుకోరు. అలాగే జుట్టును లాగడం లేదా కట్టు కోవడం వల్ల జుట్టు మరింత దెబ్బ తింటుంది. జుట్టు రాలడానికి దారితీసే ఇలాంటి ప్రవర్తనలకు దూరంగా ఉండాలి. కానీ, జుట్టు రాలడం అంతా ఒత్తిడికి సంబంధించినది కాదని నిపుణుడు పేర్కొన్నాడు. ఇతర అంతర్లీన వైద్య పరిస్థితులు లేదా జన్యుపరమైన అంశాలు కూడా మీ జుట్టు ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు. ఇంటి నివారణలు ఒత్తిడి-ప్రేరిత జుట్టు నష్టం కోసం ఖచ్చితమైన చికిత్స లేదు. కానీ జుట్టు రాలడానికి చికిత్సలు మరియు ఇంటి నివారణలు ఉన్నాయి. అవి మీ జుట్టు యొక్క స్థితిని మెరుగు పరచడంలో సహాయపడతాయి మరియు జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తాయి.

**కొబ్బరి నూనె:** కొబ్బరి నూనెలో కొవ్వు, ఆమ్లాలు పుష్కలంగా ఉంటాయి. అవి జుట్టుకు పోషణ, తేమను అందిస్తాయి. మరియు ఇందులోని యాంటీ బాక్టీరియల్ మరియు యాంటీ ఫంగల్ లక్షణాలు మీ శిరోజాలను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడతాయి. పొడి లేదా దెబ్బతిన్న జుట్టు ఉన్న మహిళలు కొబ్బరి నూనెను ఉపయోగించవచ్చు. నూనెను జుట్టు మరియు తలకు పట్టించి, కనీసం 30 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై తేలిక పాటి షాంపూతో జుట్టును కడగాలి. హెయిర్ డ్యామేజ్ తీవ్రతను బట్టి వారానికి ఒకటి లేదా రెండు సార్లు ఇలా చేయవచ్చు.

**కలబంద:** కలబందలో ఎంజైమ్‌లు ఉన్నాయి, ఇవి ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహించడంలో మరియు స్కాల్ప్‌కు ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. సెన్సిటివ్ లేదా డ్రై స్కాల్ప్ ఉన్న మహిళలు కలబంద జెల్‌ను సహజ కండీషనర్‌గా ఉపయోగించవచ్చు. జెల్‌ను జుట్టు మరియు తలకు అప్లై చేసి, 10 నుండి 15 నిమిషాల పాటు అలాగే ఉంచి, ఆపై తేలికపాటి షాంపూని ఉపయోగించి జుట్టును కడగాలి. కనీసం వారానికి ఒకసారి ఇలా చేయండి.

**అర్గన్ నూనె** ఆర్గాన్ నూనెలో యాంటీ ఆక్సిడెంట్లు మరియు విటమిన్ ఇ పుష్కలంగా ఉన్నాయి. ఇది జుట్టు దెబ్బతినకుండా కాపాడుతుంది మరియు ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. పొడి జుట్టు ఉన్న మహిళలు ఆర్గాన్ నూనెను లీవ్‌ఇన్ కండీషనర్‌గా ఉపయోగించవచ్చని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. జుట్టు చివర్లకు కొద్ది మొత్తంలో నూనె రాయండి, నెత్తిమీద చర్మాన్ని నివారించండి మరియు కావలసినప్పుడు జుట్టును విడదీయండి.

**ఉల్లిపాయ రసం:** ఉల్లిపాయ రసంలో సల్ఫర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరుస్తుంది మరియు జుట్టు పెరుగుదలకు సహాయపడుతుంది. ఉల్లిపాయ రసాన్ని ఉపయోగించడానికి, కొన్ని ఉల్లిపాయ ముక్కలను తరగండి మరియు రసం తీయండి. దీన్ని నేరుగా మీ తలకు పట్టించి 30 నిమిషాల తర్వాత కడిగేయండి. స్కాల్ప్ మసాజ్ అనేది ఒత్తిడిని తగ్గించడానికి మరియు మీ జుట్టు మూలాలకు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడే గొప్ప మార్గం. ఇది మీ జుట్టుకు పోషణను అందిస్తుంది మరియు పెరుగుదలను ప్రేరేపించడంలో సహాయపడుతుంది. ఏ విషయంలోనైనా ఒత్తిడికి గురి కాకుండా, నిదానంగా ఆలోచించి నిర్ణయం తీసుకోవడం అనేది అందరికీ ముఖ్యమైన విషయం. ఆరోగ్యకరమైన జుట్టు పెరుగుదలకు సమతుల్య ఆహారం చాలా అవసరం, కాబట్టి మీ ఆహారంలో తగినంత ప్రొటీన్, విటమిన్లు మరియు ఖనిజాలు ఉండేలా చూసుకోండి.

# కాళ్ళ మధ్య దద్దుర్లు ఇబ్బంది పెడుతున్నాయా?



తొడల లోపలి దురద, రాషెస్ ఇబ్బంది పెడుతున్నాయా? దీన్ని వదిలించుకోవడానికి ఇక్కడ కొన్ని సాధారణ మార్గాలు ఉన్నాయి! కొందరికి ఎప్పుడూ తొడల మీద కాళ్ల మధ్య దద్దుర్లు రావడం మనకి తెలిసే ఉండవచ్చు. మీకు దగ్గరగా ఉన్న వ్యక్తులు కూడా ఈ ప్రభావాన్ని కలిగి ఉంటారు. వేసవిలో అధిక వేడి కారణంగా చెమట పట్టడం వల్ల తొడ ప్రాంతంలో ఈ రకమైన దురద వస్తుంది. ఈ దురద కాళ్ల మధ్య ఉండడం వల్ల అంత తేలికగా తగ్గదు. మనం ఆఫీసులో లేదా బహిరంగ ప్రదేశాల్లో ఉన్నప్పుడు, ఈ ప్రాంతంలో దురద ఒక రకమైన అసౌకర్యాన్ని కలిగిస్తుంది. తొడల దురదను వదిలించు కోవడానికి జామకాయ సహాయ పడుతుంది. కొబ్బరి నూనెను జామకాయ తొక్కతో కలిపి దురద ఉన్న ప్రదేశంలో రాయండి. మరో రెండు రోజుల్లో దురద మాయమ వుతుంది. ఆవాల నూనె, నీరు మరియు నిమ్మ నిమ్మరసం, ఈ మూడిటిని కలిపి గ్రైండ్ చేసి ఆ పేస్టును దురద ఉన్న ప్రదేశంలో రాస్తే దురద వెంటనే మాయమవుతుంది.

**కొత్తిమీర ఆకులు** 20 గ్రాముల ఆకుకూరల ఆకులను 100 గ్రాముల నీటిలో ఉడకబెట్టండి. తొడ దురదగా ఉన్నప్పుడు ఈ నీటితో ఆ ప్రాంతాన్ని కడగాలి. ఆకుకూరల ఆకులను చూర్ణం చేసి దురద ఉన్న చోట రాసుకుంటే మూలాల్లోని దురద నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. నిమ్మ మరియు అరటిపండు శరీరానికి చాలా మేలు చేసే ఆహారం. వివిధ వ్యాధులకు కూడా ఇది అద్భుతమైన ఔషధం. దురద ఉన్న ప్రదేశంలో నిమ్మరసం మరియు అరటిపండు మిశ్రమాన్ని అప్లై చేయడం వల్ల దురద త్వరగా నయమవుతుంది. కొబ్బరినూనె, నిమ్మరసం కలిపి దురద ఉన్న చోట అప్లై చేసి చేతులతో మృదువుగా మసాజ్ చేయాలి. ఇది దురదను వేగంగా నయం చేస్తుంది. చర్మ వ్యాధులకు సింపుల్ రెమెడీస్ దురద, తామర, సోరియాసిస్ వంటి చర్మ వ్యాధులు ఎవరికైనా రావచ్చు. వీటన్నింటికీ సహజ సిద్ధమైన నివారణలు మంచి ఫలితాలను ఇస్తాయి. దీనికి ఆవు నెయ్యి చక్కటి పరిష్కారం. క్యాన్సర్-పోరాట గుణాలను కలిగి ఉన్న ఆవు నెయ్యి ఈ పరిస్థితికి సరైన ఔషధం. నెయ్యి ఎంత పాతదైతే అంత పుల్లగా ఉంటుంది. మరియు చాలా విలువైనది. పాత నెయ్యి చాలా పుల్లగా ఉంటుంది మరియు వివిధ చర్మ వ్యాధులకు పరిష్కారాన్ని ఇస్తుంది. నెయ్యి ఎలా ఉపయోగించాలి? తామర వంటి పరిస్థితులకు నెయ్యి ఒక వరం. ఆవు నెయ్యి ఎంత సేవించినా ఎటువంటి సైడ్ ఎఫెక్ట్ ఉండవు, దానికి బదులు రకరకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఒత్తిడి వంటి రుగ్మతలకు, 10 గ్రాముల ఎండుమిర్చి, పసుపు సీసం, గాల్వనైజ్డ్ సాల్మన్ మరియు నెయ్యిలో కలపండి.ఈ మిశ్రమాన్ని తామర ప్రభావిత ప్రాంతంలో రోజుకు 3-4 సార్లు రాయండి. రాబోయే కొద్ది రోజుల్లో తామర పూర్తిగా మాయమవుతుంది. ఈ రకమైన స్కిన్ ఇన్ఫెక్షన్ సకాలంలో చికిత్స చేయకపోతే వివిధ తీవ్రమైన పరిణామాలకు కారణమవుతుంది. ఈ రకమైన ఇన్ఫెక్షన్ ముఖ్యంగా జననేంద్రియాలు లేదా చంకలు వంటి దాచిన ప్రదేశాలలో సంభవించినప్పుడు మరింత తీవ్రమైన నష్టాన్ని కలిగిస్తుంది. తడి బట్టలు, గట్టి బట్టలు, చెమట, సబ్బు మొదలైన వాటి వల్ల ఈ వ్యాధులు వస్తాయి. ఈ ఇన్ఫెక్షన్ వల్ల చర్మం ఎర్రగా, దద్దుర్లు, దీర్ఘకాలం దురదగా మారుతుంది. ఒకసారి ఇన్ఫెక్షన్ వ్యాపిస్తే, అది నయం కావడానికి చాలా సమయం పడుతుంది.

# పిగ్మెంటేషన్ నుండి దూరంగా ఉండండిలా!




వేసవి కాలంలో మీ నుదిటిపై హైపర్పిగ్మెంటేషన్ సమస్య తరచుగా పెరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఈ సీజన్‌లో ప్రకాశవంతమైన సూర్య కాంతి తాకడం లేదా పదేపదే చెమట తుడుచుకోవడం. మధుమేహం సమస్య ఉన్నవారిలో నుదురు రంగు కూడా నల్లగా ఉండే అవకాశం ఉంటుంది. నుదిటి యొక్క ముదురు రంగును తేలికగా చేయడానికి, మీరు అనేక సహజ నివారణలు చేయవచ్చు. ఇవి నుదురు నలుపును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ నివారణలు వెంటనే వాటి ప్రభావాన్ని చూపించవని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం, కానీ క్రమంగా చూడవచ్చు. కాబట్టి నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించడానికి కొన్ని సహజసిద్ధమైన ప్రయత్నాలను ఇక్కడ మీకు చెప్పబోతున్నాం, ఆ తర్వాత మీరు నుదుటిపై ఉన్న నలుపును తొలగించుకునే ప్రయత్నం చేయవచ్చు. క్రింది చిట్కాలలో అందరికీ అన్నీ నప్పకపోవచ్చు. దయచేసి మీ చర్మ తత్వాన్ని బట్టి ఇవి మీకు సరిపడతాయో లేదో తెలసుకుని వాడగలరు.

నుదురు నలుపును పోగొట్టే రెమెడీస్

1. **నిమ్మరసం:** నిమ్మరసం సహజ బ్లీచింగ్ ఏజెంట్ యొక్క లక్షణాలను కలిగి ఉంది, ఇది మీ చర్మాన్ని కాంతివంతం చేయడంలో సహాయపడుతుంది. దీన్ని ఉపయోగించడానికి, మీరు చేయాల్సిందల్లా తాజా నిమ్మకాయను పిండి, దాని రసాన్ని తీయండి. దాన్ని తర్వాత మీ నుదిటిపై అప్లై చేసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

2. **కలబంద** కలబందలో చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఉన్నాయి, దీని కారణంగా నుదిటిపై నల్ల మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా తాజా కలబంద జెల్‌ను మీ నుదిటిపై అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత నీటితో కడగాలి.

3. **టమోటా రసం:** టొమాటో జ్యూస్‌లో ఉండే సహజసిద్ధమైన యాసిడ్స్ చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయ పడతాయి. మీ నుదిటిపై టొమాటో రసాన్ని అప్లై చేసి 1 నిముషం అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి.

4. **పసుపు:** పసుపును సహజ చర్మ కాంతివంతంగా పిలుస్తారు. దీన్ని ఉపయోగించడం వల్ల మీ నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఒక చెంచా పాలలో చిటికెడు పసుపు పొడిని కలపి నుదుటిపై రాయండి. దీని తర్వాత, కాసేపు ఇలా ఆరనిచ్చి, 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడగాలి.

5. **బంగాళాదుంప రసం:** బంగాళా దుంపలలో సహజమైన బ్లీచ్ ఏజెంట్ లక్షణాలు ఉన్నాయి, ఇవి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయ పడతాయి. ఒక పచ్చి బంగాళా దుంపను తురుమి, దాని రసాన్ని తీయండి. తర్వాత ఈ రసాన్ని మీ నుదుటిపై సర్క్యులర్ మోషన్‌లో అప్లై చేసి 2 నిమిషాల పాటు మసాజ్ చేసి 1 నిమిషం తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

6. **పెరుగు:** పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుంది, ఇది టానింగ్‌ను తొలగించడంలో మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఇది చర్మానికి మెరుపును కూడా తెస్తుంది. పెరుగును నుదుటిపై రాసి తేలికపాటి చేతితో మసాజ్ చేసి అరగంట పాటు ఉంచిన తర్వాత కడిగేయాలి.

7. **నూనె**: టానింగ్‌ను తొలగించడంలో నూనెలు కూడా ప్రభావవంతంగా ఉంటాయి. నూనెలు చర్మాన్ని శుభ్రపరిచే అనేక రకాల కొవ్వు అమ్లాలను కలిగి ఉంటాయి. హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించడానికి నూనెలను కూడా పూయవచ్చు. కొబ్బరినూనె, ఆలివ్ నూనె కలిపి నుదుటిపై రాసుకుని మర్దన చేసి కడిగితే మంచి ఫలితం ఉంటుంది. ఇది వారానికి 3 నుండి 4 సార్లు వర్తించవచ్చు. వీటిని వాడాకా ముఖాన్ని సబ్బుతో మాత్రం కడకండి. బియ్యంపిండిని వాడండి.

# ఆరోగ్యం గురించి నిజాలని నమ్మేవన్నీ అపోహాలే, ?



ఆరోగ్యం విషయం వచ్చే సరికి చాలా మంది చాలా రకాల సలహాలు ఇస్తుంటారు. కడుపు మంటగా ఉందని, ఉబ్బరంగా ఉందని, జలుబు చేసిందని చెబితే చాలు రకరకాల చిట్కాలను టకటకా చెప్పేస్తుంటారు. అందులో చాలా వరకు మంచి ఫలితాలను ఇస్తాయి కూడా. అలాగే ఆరోగ్యం విషయంలో చాలా మంది అవగాహన ఉన్నప్పటికీ కొన్ని అపోహలను కూడా నిజమని నమ్మేస్తుంటారు. దెబ్బలు తగిలితే అవి తినొద్దు ఇవి తినొద్దు, ఆ ఫుడ్స్ తింటే ఈ రోగం వస్తుంది అంటూ చాలానే చెబుతుంటారు. అయితే చాలా మంది నిజమని నమ్మే కొన్ని అపోహలు ఉన్నాయి. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. డయాబెటిస్‌పై ఇవన్నీ అపోహలు మాత్రమే, నిజమని నమ్మొద్దు

**1.వెజిటేరియన్స్‌కు తగినంత ప్రొటీన్ అందదు:** ఇందులో ఎంతమాత్రం నిజం లేదు. శాకాహారులు కూరగాయలు, ఎండు బఠానీలు, బీన్స్, చిక్‌పీస్, కిడ్నీ బీన్స్, తృణధాన్యాలు, గింజలు, విత్తనాలు, సోయా ఉత్పత్తులు సహా అనేక రకాల ఆహారాలు తినడం ద్వారా తగినంత ప్రొటీన్ తీసుకుంటారు. మాంసంలో మాత్రమే ప్రొటీన్ ఉంటుంది, కూరగాయల్లో, తృణధాన్యాల్లో ఉండదు అనుకోవడం తప్పు. అలాగే శాకాహారులు కాల్షియం, ఐరన్, విటమిన్ బి12, డి వంటి ఇతర పోషకాల కోసం సమతుల్యమైన ఆహారం తీసుకోవడం ముఖ్యం.

**2. చాక్లెట్లు, ఫ్రైడ్ ఫుడ్స్ తింటే మొటిమలు వస్తాయి:** చర్మం కింద ఉండే ఆయిల్ గ్రంథులు సెబమ్ అనే పదార్థాన్ని ఎక్కువగా ఉత్పత్తి చేసినప్పుడు మొటిమలు ఏర్పడతాయి. ఇది సాధారణంగా చర్మాన్ని లూబ్రికేట్ గా ఉంచడానికి సహాయపడుతుంది. అయితే అధికంగా ఉత్పత్తయ్యే సెబమ్, మృత చర్మ కణాలు చర్మ రంధ్రాలను మూసివేసినప్పుడు, ఆ ప్రాంతంలో చికాకు, వాపు, ఎర్రగా మారుతుంది. సెబాకౌస్ గ్రంథులు హార్మోన్ల కారణంగా అధిక సెబమ్ ను ఉత్పత్తి చేస్తాయి. ఇతరుల కంటే టీనేజర్లలో మొటిమలు ఎక్కువగా కనిపించడానికి అదే కారణం. అలాగే కొన్ని సందర్భాల్లో ఒత్తిడి, జెనెటిక్స్ కూడా కారణం కావొచ్చు. అంతే కానీ చాక్లెట్లు, ఫ్రైడ్ ఫుడ్స్ తింటే మొటిమలు వస్తాయన్నది అపోహ మాత్రమే.

**3. చేతి వేళ్లు విరవడం వల్ల ఆర్థరైటిస్ వస్తుంది:** చేతి వేళ్లు విరవడం అదే మెటికలు వేయడం వల్ల ఆర్థరైటిస్ (కీళ్ల నొప్పులు ) వస్తాయని కొందరు నమ్ముతుంటారు. చేతి వేలి జాయింట్లలో సైనోవియన్ అనే ద్రవం ఉంటుంది. దీంట్లో ఒకరకమైన గ్యాస్ ఎప్పటికప్పుడు నిండిపోతుంది. దీంతో చేతి వేళ్లను విరిచినప్పుడు గ్యాస్ ఒక్కసారిగా తొలగిపోవడం వల్ల టిక్ అనే శబ్దం వస్తుంది. తరచూ ఇలా చేతి వేళ్లను విరవడం వల్ల మృదులాస్థి దెబ్బతింటుందని వైద్యులు చెబుతున్నారు. అయితే దీని వల్ల కీళ్లనొప్పులు (ఆర్థరైటిస్) వస్తుందన్న ఆధారాలేవీ లేవు.

**4. ఆస్తమా ఉన్న వాళ్లు వ్యాయామం చేయవద్దు:** ఆస్తమా ఉన్న వాళ్లు వ్యాయామం చేయకూడదని చాలా మంది అంటారు. అయితే ఏరోబిక్ లాంటి వ్యాయామాలు చేయడం వల్ల శ్వాస రేటు పెరుగుతుంది. క్రమంగా ఈ స్థాయిని పెంచుతూ పోతే ఊపిరితిత్తుల శక్తిని మెరుగుపరుస్తుంది. రన్నింగ్ లాంటి వాటికి దూరంగా ఉండటం మంచిదే కానీ పూర్తిగా వ్యాయామం చేయకపోవడం మంచిది కాదని వైద్యులు చెబుతున్నారు. నడక, సైక్లింగ్, స్విమ్మింగ్, బేస్ బాల్, సాఫ్ట్‌బాల్, వాలీబాల్, టెన్నిస్ వంటి (ఎక్సర్‌సైజ్ ఇండ్యూస్డ్ ఆస్తమా)ని ప్రేరేపించే అవకాశం తక్కువగా ఉన్న అనేక క్రీడలు ఉన్నాయి.

**5. స్పైసీ ఫుడ్స్ వల్ల అల్సర్ వస్తుంది:** స్పైసీ ఫుడ్స్ వల్ల అల్సర్ వస్తుంది అనడం కొంత వరకు తప్పే. పెప్టిక్ అల్సర్ కేసుల్లో దాదాపు మూడింట రెండు వంతులు హెలికోబాక్టర్ పైలోరీ వల్ల వస్తాయి. యాస్పిరిన్ వంటి యాంటీ ఇన్ఫమేటరీ డ్రగ్స్ తీసుకోవడం, లేదా పొగాకు తాగడం, ఆల్కహాల్ సేవించడం వంటివి అల్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. అయితే మసాలా అహారాలు, స్పైసీ ఫుడ్స్ తినడం వల్ల అప్పటికే ఉన్న అల్సర్ ఎక్కువ అవుతుంది తప్ప కొత్తగా అల్సర్ రాదు.

# నెల్లూరు చేపల పులుసు - ఆంధ్రా స్టైల్ ఫిష్ కర్రీ



ఆంధ్రా రుచులంటే అందరికీ చాలా ఇష్టం. ముఖ్యంగా నాన్ వెజ్ వంటలు. ముఖంగా కొంచెం కారంగా తినాలనుకునే వారికి నెల్లూరు వంటకాలు స్పెషల్‌గా ట్రీట్ చేస్తాయి. ఇక ప్రాంతాల వారీగా తీసుకుంటే ఒక్కొక్కో జిల్లాకు ఒక్కో ప్రత్యేకమైన వంట ప్రసిద్ధి చెంది ఉంటుంది. ఉదాహరణకు గుంటురు చికెన్, కాకినాడ కాజా, రాయలసీమ నాటుకోడి పులుసు, నెల్లూరు చేపల పులుసు ఆహా ఇలా చెప్పుకుంటూ పోతే చాలానే ఉన్నాయి. అందుకే చాలా మందికి ప్రాంతీయ వంటకాలంటే చాలా ఇష్టం.

ఈ నెల్లూరు చేపల పులుసు వంటకాన్ని మనం ఇంట్లోనే తయారుచేసుకోవచ్చు . దీన్ని ఇంట్లో అందరూ ఇష్టపడతారు. నెల్లూరు చేపల పులుసు పచ్చిగా, కారంగా, నోరూరిస్తూ, రుచిగా బాగుంటుంది. అసలు నెల్లూరు చేపల పులుసు వంటకంలో మిరియాలు మరియు కొత్తిమీర ఉండవు, కానీ చాలా వంట పుస్తకాలలో దాని గురించి ప్రస్తావించబడింది.

తయారు చేయుటకు పట్టే సమయం: 10 నిమిషాలు, వంటకు పట్టే సమయం: ఒక గంట, మొత్తం సమయం 1:10ని॥లు. ఐదుగురికి సరిపడా వంట.

కావలసినవి: 4 టేబుల్ స్పూన్లు అల్లం, (ఇండియన్ నువ్వులు) నూనె, 1/4 టీస్పూన్ ఆవాలు, 1/4 టీస్పూన్ జీలకర్ర గింజలు, 1/4 టీస్పూన్ మెంతి గింజలు, 3 ఎండు ఎర్ర మిరపకాయలు, 3 రెమ్మలు కరివేపాకు, 8 లవంగాలు, తరిగిన వెల్లుల్లి, 4 పచ్చిమిర్చి, 15-20 చిన్న ఉల్లిపాయలు (చిన్న ఉల్లిపాయలు), 1 నిమ్మ సైజు చింతపండు, 6 చాలా పండిన టమోటాలు, 1 టీస్పూన్ పసుపు పొడి, 2 టీస్పూన్లు ఎర్ర మిరప పొడి, 3 టీస్పూన్లు ధనియాల పొడి (ధనియా), 1.5 టీస్పూన్ ఉప్పు, ఎముకలతో 500 గ్రాముల మంచినీటి చేప, 4 కప్పుల నీరు, స్పైస్ పౌడర్ కోసం: 1/8 టీస్పూన్ మెంతి గింజలు 1/4 టీస్పూన్ ఆవాలు, 1 టీస్పూన్ జీలకర్ర గింజలు, 1 టీస్పూన్ కొత్తిమీర గింజలు, 1 టీస్పూన్ నల్ల మిరియాలు

తయారీ విధానం: 1. పాన్‌లో 6-8 టేబుల్ స్పూన్ల అల్లం (నువ్వులు) నూనె వేసి వేడి చేయండి. నూనెతో వేడి అయ్యాక అందులో ఆవాలు, జీలకర్ర, మెంతులు, ఎండు మిరపకాయలు మరియు కరివేపాకు జోడించండి. కరివేపాకు కరకరలాడే వరకు వేయించాలి. 2. సన్నగా తరిగిన వెల్లుల్లి, తరిగిన పచ్చిమిర్చి మరియు సన్నగా తరిగిన ఉల్లిపాయలు (చిన్న ఉల్లిపాయలు) జోడించండి. మీ అభిరుచికి అనుగుణంగా పచ్చిమిర్చి జోడించండి. అవి లేత గోధుమరంగు వచ్చేవరకు వేయించాలి. మీరు జింజిలీ ఆయిల్ ఉపయోగిస్తుంటే నూనె బుడగలా వస్తుంది. పర్లేదు. 3. పెద్ద నిమ్మకాయ సైజు చింతపండును 2 కప్పుల వేడి నీటిలో నానబెట్టండి. ఇది 20 నిమిషాలు నాననివ్వండి. చింతపండును బాగా పిండుకుని గుజ్జులా చేసుకోవాలి. విత్తనాలను వదిలించుకోవడానికి గుజ్జును వడకట్టండి. పక్కన పెట్టండి. 4. బ్లెండర్లో 6 టమోటాలు పేస్ట్ చేస పక్కన పెట్టండి. 5. టొమాటో ప్యూరీ మరియు చింతపండు గుజ్జు జోడించండి. ఒక టీస్పూన్ పసుపు పొడి, 2 టీస్పూన్ల ఎర్ర కారం పొడి మరియు 3 టీస్పూన్ల ధనియాల పొడి (ధనియా) జోడించండి. నిష్పత్తి 1:2:3. ఉప్పులో కలపండి. మరో 2 కప్పుల నీరు కలపండి. 6. గ్రేవీని ప్రతి 5 నిమిషాలకు ఒకసారి కదిలిస్తూ తక్కువ మంట మీద 30 నిమిషాలు ఆవేశమును అణిచిపెట్టుకోండి. 30 నిమిషాల తర్వాత నూనె పైకి తేలడం ప్రారంభమవుతుంది. గ్రేవీ ఉడికిందనడానికి ఇది ఖచ్చితంగా సంకేతం. 7. అందులో చేప ముక్కలను వేసి తక్కువ మంట మీద 7-8 నిమిషాలు ఉడికించాలి. ఈ రెసిపీకి మంచినీటి చేప బాగా ఉడికి మంచి వాసన వస్తుంది. 8. చేపలు ఉడుకుతున్నప్పుడు, కూర కోసం మసాలా పొడిని తయారు చేద్దాం. ఒక భారీ పాన్ వేడి చేసి, మెంతులు, జీలకర్ర, కొత్తిమీర, ఆవాలు మరియు ఎండుమిర్చి వేసి 5 నిమిషాలు చిన్న మంటపై పొడిగా వేయించండి. 9. తక్కువ మంట కీలకం. తొందర పడవద్దు. అంతా పాప్ అవ్వడం మరియు బ్రౌన్ రంగులోకి వచ్చే వరకు డ్రై రోస్ట్ చేయండి. వేడి నుండి తీసివేసి ఒక ప్లేట్ మీద చల్లబరచండి. మిశ్రమం చల్లారిన తర్వాత చాలా మెత్తగా మెత్తగా రుబ్బుకోవాలి. 10. పాన్ కు పొడిని జోడించండి. ఒక నిమిషం మంట తగ్గించి పెట్టుకోండి. అన్నంతో వేడిగా సర్వ్ చేయండి.

# భీమిలో దారుణం

## పెంపుడు కుక్క కరవడంతో తండ్రి కొడుకు మృతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): నర్సింగ రావు (59), కొడుకు భార్గవ్(27) ను వారం క్రితం వారి పెంపుడు కుక్క కరిచింది.

భార్గవ్ ను ముక్కు మీద, నర్సింగరావు ను కాలిపై కరిచిన వారి పెట్ డాగ్ రెండు రోజుల్లో చనిపోవడంతో వారు అలెర్ట్ అయ్యారు..రేబిస్ ఇంజక్షన్స్ వేయించుకున్నారు. అయితే బ్రెయిన్ తో పాటు ఇతర భాగాలకు రేబిస్ సోకడంతో ట్రీట్మెంట్ తీసుకుంటూనే.తండ్రి కొడుకు మరణించారు.

# ప్రజలకు మంచి నమ్మకమైన పరిపాలన అందిస్తాను: కలెక్టర్ సృజన



ప్రజలకు మంచి నమ్మకమైన పరిపాలన అందిస్తానని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన సృజన అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్గా సృజన ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది. అందులో భాగంగా బుధవారం సృజన బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం నుంచి వేద పండితులు వచ్చి ఆశీర్వచనం చేశారు. ఆలయం తరుపున కార్య నిర్వహణ అధికారి రామారావు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కలుషిత నీరు సరఫరా కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజా ఆరోగ్యమే తన ప్రథమ లక్ష్యమని అన్నారు. నగరంలో డయేరియా ప్రభలిందన్న దానిపై పూర్తి నివేదిక తెప్పించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకునేలా నగరపాలక సంస్థకు తగు ఆదేశాలు ఇచ్చినట్లు చెప్పారు. ప్రజలకు ఎల్లవేళలా అధికారులు అందుబాటులో ఉండాలని, వారి సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

# 1వ తేదీ నుంచి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం పర్యటన

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు జులై 1వ తేదీ నుంచి తన పిఠాపురం నియోజక వర్గంలో పర్యటించనున్నారు. అదే రోజు సాయంత్రం పిఠాపురంలో వారాహి సభ నిర్వహిస్తారు. తనను గెలిపించిన పిఠాపురం నియోజక వర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియచేస్తారు. మూడు రోజులపాటు పిఠాపురంతోపాటు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో పలు అధికారిక కార్యక్రమాలలో పాల్గొంటారు. కాకినాడ జిల్లా అధికారులు, పిఠాపురం నియోజకవర్గ అధికారులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్షిస్తారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేకంగా సమావేశం కావాలని నిర్ణయించారు.

**29వ తేదీన కొండగట్టుకు...**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ నెల 29వ తేదీన కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్తారు. స్వామివారిని దర్శించుకొని పూజాదికాలు నిర్వహిస్తారు.

# చిల్లగింజల గురించి సంపూర్ణ వివరణ

ఈ చిల్లగింజలను సాధారణ భాషలో ఇండుప గింజ , నిర్మలి అని కూడా పిలుస్తారు . మురికిగా ఉన్న నీటిని తేటగా చేయుటకు ఈ గింజను వాడతారు. వర్షాకాలములో నదీ ప్రవాహములలో , వాగులలో వచ్చు నీరు బురద , కల్మషముతో కూడి ఉండును. ఆ నీటిని నిర్మలముగా చేయుటకు నీరు పట్టి ఉన్న బిందెలలో ఈ చిల్లగింజని అరగదీసి వచ్చిన గంధమును నీటిలో కలుపుతారు. ఇది నీటిలోని బురద , కల్మషములను శుద్ధి చేయుటయే కాక నీటిలో గల అనేకరకాల విషపదార్థాలను కూడా నిర్మూలించును అని ఆధునిక పరిశోధనలు రుజువుచేసినవి.

ఈ చిల్లగింజలు నీటిలో కలిగిన రసాయనిక విషపదార్థాలనే కాకుండా పరమాణు జన్యుమైన విషపదార్థాలను కూడా నిర్మూలించును. ఇది కేవలం నీటిని శుభ్రపరచడం మాత్రమే కాకుండా అనేకరకాలైన వ్యాధులను కూడా నయం చేయును . ముఖ్యంగా మూత్రాశయ సంబంధ వ్యాధులను తగ్గించి మూత్రమును జారీ అయ్యేట్టు చేయును . మూత్రాశయం నందలి రాళ్లను కరిగించును. మధుమేహమును తగ్గించును . మధుమేహరోగులు చిల్లగింజలు , చంద్ర చెక్క , వేగిసచెక్క ఈ మూడింటితో తయారుచేసిన కషాయం నిత్యం వాడుట వలన మధుమేహము తగ్గును. కామెర్ల నందు కూడా పనిచేయును . వాపులు తగ్గును. తరచుగా వచ్చు జలుబు తగ్గును. శరీరం బరువు తగ్గి సన్నబడేలా చేయును . నేత్రములకు మంచిది .

చిన్నపిల్లల్లో మరియు పెద్దవారిలో తరచుగా కనిపించే నులిపురుగుల సమస్యను నిర్మూలించును. చర్మవ్యాధులు నందు పనిచేయును . చర్మవ్యాధుల యందు నిమ్మగింజలతో కలిపి వాడుచున్న మంచి ఫలితం కనిపించును. తెలంగాణ ప్రాంతములో తాంబూలం నందు వక్కతో పాటు చిల్లగింజల ముక్కలు కూడా వాడుట సాంప్రదాయముగా ఉన్నది. ప్రతిరోజు చిల్లగింజను వాడుట వలన మూత్రాశయములో రాళ్లు ఏర్పడకుండా మూత్రం సాఫీగా జారి అయ్యేలా చేస్తుంది.

# గొప్ప మానవతావాది... పరిపాలనా సంస్కర్త కలెక్టర్ మల్లికార్జున

## వీడ్కోలు సభలో ఆత్మీయతను కనబరిచిన జిల్లా అధికారులు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): తన పరిపాలనా విధానాలతో, సేవా భావంతో జిల్లా ప్రజల అందరి మనసూ గెలుచుకున్న జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున గొప్ప మానవతావాది, పరిపాలనా సంస్కర్త అని జిల్లా అధికారులు పేర్కొన్నారు. ఆయన జిల్లాకు అందించిన సేవలు అమోఘం, అద్వితీయం అని ప్రశంసించారు. మృదు స్వభావి, సహన శీలి అని కితాబిచ్చారు. జిల్లా వైద్య రంగంలో, పరిపాలనా విధానంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. జిల్లా కలెక్టర్ గా దాదాపు మూడు సంవత్సరాలు ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్ళిపోతున్న జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జునకు స్థానిక దసపల్లా హెూటల్ లో మంగళవారం సాయంత్రం జిల్లా అధికారులు ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. మూడు సంవత్సరాల కాలంలో జిల్లా ప్రజలకు అందించిన అందించిన సేవలను, ఉత్తమ పరిపాలనా తీరును ప్రశంసించారు.

ఈ సందర్భంగా జిల్లా అధికారులు కలెక్టర్ డా. ఎ. మల్లికార్జునను, ఆయన సతీమణిని ఆత్మీయంగా సత్కరించుకున్నారు. జ్ఞాపికలు బహూకరించారు. ఆయనతో అధికారులకున్న అనుభవాలను పంచుకున్నారు.

**మంచి మనసున్న కలెక్టర్**

కార్యక్రమంలో భాగంగా పోలీస్ కమిషనర్ డా.ఎ. రవిశంకర్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, ఈపీడీసీఎల్ సీఎండీ పృథ్వీతేజ్, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా స్థాయి ఉన్నత అధికారులు మాట్లాడారు. జిల్లా కలెక్టర్ గా తనదైన శైలిని కనబరిచి ప్రజలకు ఉత్తమ సేవలందించారని కొనియాడారు. మంచి అధికారిగా.. మంచి మనసున్న వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకున్నారని పేర్కొన్నారు. అటు అధికారులకు, ఇటు ప్రజలకు వైద్యపరమైన పరీక్షకు చేయించారని, జిల్లా వైద్య రంగంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. ఆసుపత్రులు, పాఠశాలలు, వసతి గృహాల్లో అనేక సదుపాయాలు కల్పించారని పేర్కొన్నారు. మూడేళ్ల కాలంలో జిల్లాకు, జిల్లా ప్రజలకు అందించిన ఆయన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని ఉద్ఘాటించారు.

**జిల్లాతో నాది మరిచిపోలేని అనుబంధం: డా. ఎ. మల్లికార్జున**

విశాఖపట్నం జిల్లాలో దాదాపు మూడు సంవత్సరాల పని చేశానని.. ఈ కాలంలో జిల్లాతో, జిల్లా ప్రజలతో విడదీయరాని బంధం ఏర్పడిందని జిల్లా కలెక్టర్ గా పని చేసి బదిలీపై వెళ్ళిపోతున్న డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. పైస్థాయి నుంచి కింది స్థాయి వరకు అనేక మందితో పని చేశానని ఎన్నో విషయాల్లో అనుభవాలను పంచుకున్నానని గుర్తు చేశారు. అందరి సహకారంతో ఎన్నో రకాల మంచి పనులు చేపట్టగలిగామని చెప్పారు. ఎంతోమంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వగలిగామని పేర్కొన్నారు. పరిపాలనా పరమైన ఎన్నో అంశాల్లో అధికారులు, సిబ్బంది సహకరించారని పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా ప్రశాంతతకు మారుపేరు అని, ఇక్కడి ప్రజలు కూడా సౌమ్యులని అన్నారు. ఇప్పటి వరకు చాలా చోట్ల పని చేశానని అన్నిటి కంటే విశాఖ జిల్లా ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. తన పరిపాలనా కాలంలో అన్ని విధాలుగా సహకరించిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

**మాలాంటి ఎందరికో ఆదర్శంగా నిలిచారు : జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కె. మయూర్ అశోక్**

ఒక వైపు సేవా దృక్పథం కనబరుస్తూ.. మరో వైపు పరిపాలనా దక్షత చూపుతూ అందరి మన్ననలు అందుకున్న కలెక్టర్ గా డా. ఎ. మల్లికార్జున నిలిచిపోతారని పేర్కొన్నారు. నాలుగు నెలల పాటు ఆయనతో పని చేశానని.. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నానని గుర్తు చేశారు. ఎలాంటి ఛాలెంజ్ ని అయినా సులభంగా ఎదుర్కోవటం అనేది ఆయన్ని చూసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. ఎన్నికలను అత్యంత ప్రశాంతంగా నిర్వహించి తనదైన ముద్రను చేసుకున్నారని గుర్తు చేశారు. మాలాంటి ఎందరికో ఆయన ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. మంచి ఆలోచన, మంచి విజన్ ఉన్న ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.

ప్రసంగాల అనంతరం వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, రెవెన్యూ అసోసియేషన్, ఎంప్లాయిస్ అసోసియేషన్ సభ్యులు తదితరులు కలెక్టర్ మల్లికార్జున దంపతులను దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు.

# ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన వారికి బీజేపీ ఎం.పీ కార్యాలయంలో ఘన సన్మానం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎమర్జెన్సీ వ్యతిరేక దినాన్ని భాజపా నేతలు అనకాపల్లి ఎం.పీ కార్యాలయం లో నిర్వహించారు. నాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన లంక సన్యాసిరావు, చుక్క ప్రకాష్, బొడ్డేడ చలపతి భాజపా నాయకులు ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికార దాహానికి ఎమెర్జెన్సీ పాలన ఓ నిదర్శనమని ఎమర్జెన్సీ గ్రహణం స్వాతంత్ర్య భారత చరిత్రలో చీకటి అధ్యాయం. ప్రజాస్వామ్య పునాదులను కదిలించ డానికి నాటి ప్రధాని ఇందిరా గాంధీ నియంతగా వ్యవహరించిన తీరు అత్యంత దౌర్భాగ్యం.ప్రశ్నించిన ఎం.పీ ల సభ్యత్వాన్ని రద్దు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలిగిస్తూ, పౌర హక్కులను కాలరాస్తూ 21 నెలల పాటు సాగిన నియంతృత్వ, నిరంకుశ ప్రభుత్వ నిర్బంధాలను ఎదిరించి ప్రజాస్వామ్య పరిరక్షణకై పాటుపడిన వీరులందరికీ జోహార్లు అని అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీ.ఎం రమేష్ ఇప్పటికే ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ద్వారాంపుడి పరమేశ్వరరావు నాడు అరెస్ట్ అయిన వారిని ఘనంగా సన్మానించిన అనంతరం మాట్లాడుతూ ఎంపీ సీ.ఎం రమేష్ ఆదేశాలు మేరకు ఎమర్జెన్సీ వ్యతిరేక దినం కార్యక్రమం నిర్వహించమని దేశంలో ప్రజాస్వా మ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్ పాలనను ఎప్పటికీ మరువలేమని అలాంటి చీకటి రోజులు ఎప్పటికీ రాకూడదని తెలిపారు.అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ విరుద్ధంగా ఎన్ని అడ్డదారులైనా తొక్కేందుకు, ప్రజ్వాస్వామ్యాన్ని ఖూనీ చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వెనుకాడదనే దానికి ఎమర్జెన్సీ పాలనే ఓ ఉదాహరణ అని తెలిపారు.ఎమర్జెన్సీ సమయంలో జిల్లావ్యాప్తంగా దేశభక్తులు ఎమర్జెన్సీ ఉద్యమంలో పాల్గొన్న స్థానిక నాయకు లకు చిరు సత్కారం చేసి వారిని గౌరవించుకోవడం మనందరి భాద్యత అని తెలియజేసారు. బీజేపీ సీనియర్ నాయకులు సత్యారావు మాస్టారు మాట్లాడుతూ ఆ చీకటి రోజులు తలుచుకుంటేనే భయమేస్తుందన్నారు. అప్పటి ఇందిరాగాంధీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతూ ఎంతోమంది దేశభక్తులు జైలుకు వెళ్లారన్నారు. ప్రజాస్వామ్యాన్ని మనం దరం గౌరవించి కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉంటుందన్నారు. కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు డాక్టర్ వెంకట సత్యనారా యణ, ఓబీసీ రాష్ట్ర నాయకులు కర్రి రామకృష్ణ, ఎమర్జెన్సీ వ్యతిరేక దిన కార్యక్రమం ఇంచార్జ్ నాగేశ్వరరావు, అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వర రావు,గేదెల స్వరూప్, మండల నాయకులు నర్సింగ్ యాదవ్, భాస్కర్, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపి తిరుమలరావుని మర్యాదపూర్వకంగా కలసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర పోలీస్ డైరెక్టర్ జనరల్ ద్వారకా తిరుమలరావు జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వంశీకృష్ణ శ్రీని వాస్ డిజిపి కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. డిజిపికి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా విశాఖ నగర పరిధిలో శాంతిభద్రతలు మరియు పలు అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పతిపక్ష హెూదాపై జగన్ రకరకాల మాటలు



అమరావతి: 'చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు. ఐదుగురిని లాగేస్తే 17/18 మంది అవుతారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నేత హెూదా కూడా ఉండదు లాగేద్దాం అని కొందరన్నారు.. అలా చేసి ఉంటే ఆయనకు ప్రతిపక్ష నేత హెూదా కూడా ఉండేది కాదు. అక్కడ కూర్చుని ఉండేవారు కాదు' అంటూ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు శాసనసభ సాక్షిగా.. తనదైన అహంకార ధోరణితో నిండు సభలో చంద్రబాబు వైపు వేలు చూపిస్తూ, గుడ్లు ఉరుముతూ మరీ మాట్లాడారు. 'ఇదీ వాస్తవం.. తెలుసుకో' అంటూ ఏకవచనంతో హుంకరించారు కూడా!

ఆయన చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే అప్పట్లో తెదేపాకు 23 మంది సభ్యులు ఉన్నారు. వారిలో ఐదుగురిని జగన్ లాగేసుకుని ఉంటే తెదేపాకు 18/17 మంది మిగిలేవారు. అయినా చంద్రబాబుకు ప్రతిపక్ష నేత హెూదా రాదని సభలో చాలా గట్టిగా జగన్ ఏ లెక్కన చెప్పారు? సభలోని మొత్తం సీట్లలో 10 శాతం సీట్లుంటేనే ప్రధాన ప్రతిపక్ష హెూదా వస్తుందనే ఉద్దేశంతో కాదా!

ప్రస్తుత సభలో తన పార్టీకి కేవలం 11 మంది సభ్యులే ఉన్నప్పటికీ.. తానే ప్రతిపక్ష నేతనని జగన్ చెబుతున్నారు. ఈ నెల 21న సభలో సభ్యుల ప్రమాణ స్వీకారం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తర్వాత ప్రతిపక్ష నేతగా తనను ప్రమాణం చేయించకపోవడం తప్పని కూడా మంగళవారం స్పీకర్‌కు రాసిన లేఖలో నొక్కి వక్కాణించారాయన. సభ్యుల సంఖ్యాబలంతో సంబంధం లేకుండా తనను ప్రతిపక్ష నేతగా గుర్తించాలంటున్నారు. జగన్ విచిత్ర వాదన నేపథ్యంలో.. 'సంప్రదాయాలు అనేవి ఎప్పటి కప్పుడు మారుతుంటాయా? సంప్రదాయాలు అధికారంతో విర్రవీగినపుడు ఒకలా.. జన ఛీత్కారం పొందాక మరోలా ఉంటాయా?' అని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# కొప్పాకలో స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమం






అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ పరిధిలోని 84 వ వార్డు కొప్పాక హైస్కూల్లో జీవీఎంసీ అనకాపల్లి జోనల్ కార్యాలయం స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించింది. సమావేశానికి 84వ వార్డు ఇంచార్జ్ మాదంశెట్టి నీలబాబు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్కూల్ పరిసరాలు పరిశుభ్రత పట్ల శ్రద్ధ వహించాలన్నారు. ఎక్కడపడితే అక్కడ కాగితాలు చెత్తలు వెయ్యకూడదని డస్ట్ బిన్ లో మాత్రమే వేయాలన్నారు. పాఠశాల పరిశుభ్రంగా ఉండడం వలన బయట వాళ్ళు వచ్చినప్పుడు ఇక్కడ వాతావరణం క్లీన్ అండ్ గ్రీన్ గా కనబడితే తల్లి దండ్రు లకు మంచి వాతావరణం లో పిల్లలు చదువుకుంటున్నారనే భావన కలుగు తుందని, ప్రభుత్వ పాఠశాలలో పిల్లల ను చదివించడానికి ఆసక్తి చూపుతారని నీల బాబు అన్నారు. ఉపాధ్యాయులు సిబ్బంది పర్యవేక్షణలో స్కూల్ కి మంచి పేరు తీసుకురావాలని దానికి మీ వంతు సహాయ సహకారాలు అందించాలని నీలబాబు అన్నారు. జోనల్ కమిషనర్ అయ్యప్ప నాయుడు మాట్లాడుతూ స్కూల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామీణ ప్రాంతం అవడం వల్ల దోమలు క్రిమి కీటకాలు రాకుండా జాగ్రత్తలు పాటించాలని శానిటరీ సూపర్వైజర్ ఆర్ రవికుమార్ సానిటరీ ఇన్స్పెక్టర్ సిహెచ్ మాణిక్యాలరావు ఎం అప్పారావు సిహెచ్ గణేష్ సానిటరీ సెక్రటరీలు డి భాస్కరరావు వి గీత సన్యాసి కే రాజు మలేరియా డిపార్ట్మెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు బోయిన మురళి వానపల్లి బాబురావు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మాజీ సీఎం జగన్‌కు ప్రతిపక్ష హెూదా లేదన్నారు: మంత్రి పయ్యావుల కేశవ్

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్‌కు ప్రతిపక్ష హెూదా లేదన్నారు మంత్రి పయ్యావుల కేశవ్. మొత్తం సభ్యుల్లో పదో వంతు ఉంటేనే ప్రతిపక్ష నేత హెూదా ఇస్తారని మంత్రి తెలిపారు. జగన్ ఫ్లోర్ లీడర్ మాత్రమేనని పేర్కొన్నారు.

సీఎం తర్వాత ప్రతిపక్ష నేత ప్రమాణం చేయాలని జగన్ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హెూదా లేనందున ముఖ్యమంత్రి తర్వాత మంత్రులు ప్రమాణం చేశారని ఆయన గుర్తు చేశారు. అధికారంలో ఉన్నప్పుడు ఒకలా.. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరోలా జగన్ మాట్లాడుతున్నారని మంత్రి ఎద్దేవా చేశారు.

ప్రతిపక్ష నేతగా ఉంటే క్యాబినేట్ హెూదా వస్తుందని జగన్ భావిస్తున్నారని తెలిపారు. అలాగే 1984లో ఉపేందర్‌కు ప్రతిపక్ష నేత హెూదా ఇవ్వలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష హెూదా పొందడానికి పదేళ్ళు పట్టిందని మంత్రి పయ్యావుల చెప్పుకొచ్చారు.

# భవిష్యత్తులో భారత్‌ను వెంటాడనున్న నీటి సంక్షోభం : మూడీస్



న్యూఢిల్లీ : ఈ ఏడాది దేశ రాజధాని ఢిల్లీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డుస్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. దీనికితోడు ఆ రాష్ట్రాన్ని నీటి సంక్షోభం వెంటాడుతుంది. దీంతో ఢిల్లీవాసులకు తాగేందుకు నీరులేక ఇబ్బంది పడుతున్నారు. అలాగే గతంలో కర్ణాటక కూడా తీవ్రమైన నీటి సమస్యను ఎదుర్కొంది. దేశంలో ఈ రెండు రాష్ట్రాలే నీటి సమస్యల్ని ఎదుర్కొన్నాయనుకుంటే పొరపాటే. వాతావరణ మార్పుల వల్ల భవిష్యత్తులో భారత్ తీవ్రమైన నీటి సంక్షోభాన్ని ఎదుర్కోనుందని తాజాగా మూడీస్ రేటింగ్ కంపెనీ హెచ్చరించింది. భారత్‌లో రానున్న రోజుల్లో తీవ్రస్థాయిలో జలసంక్షోభం పెరగనుంది. దీనివల్ల వినియోగంలో పెరుగుదల, ఆర్థికాభివృద్ధిలోనూ, దేశీయ రుణాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉందని మూడీస్ హెచ్చరించింది. ముఖ్యంగా నీటి సంక్షోభం వల్ల కంపెనీలు, వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతినే అవకాశముంది. దాని ఫలితంగా ఆహార ధరలు పెరుగుతాయి. వ్యాపార రంగం దెబ్బతింటుంది. మొత్తంగా జలసంక్షోభం వల్ల సమాజంలోనే అశాంతి నెలకొనే ప్రమాదం పొంచి ఉందని మూడీస్ సంస్థ పేర్కొంది.

భారత్‌లో 40 శాతం కంటే ఎక్కువమందే వ్యవసాయ రంగంపై ఆధారపడి ఉన్నారు. నీటి సంక్షోభం వల్ల వీరందరి పైనా ఆ ప్రభావం పడే అవకాశం ఉంది. అదేవిధంగా దేశ వృద్ధిలోనూ ఈ సంక్షోభం అస్థిరతను పెంచుతుందని మూడీస్ పేర్కొంది. నీటి ఎద్దడివల్ల బొగ్గు ఆధారిత విద్యుదుత్పత్తి కంపెనీలు, ఉక్కు కంపెనీలు భవిష్యత్తులో ఎన్నో సమస్యల్ని ఎదుర్కోనున్నాయని, పారిశ్రామిక రంగాన్ని కుదేలు చేసే అవకాశం ఉందని మూడీస్ కంపెనీ పేర్కొంది.

నీటి నిర్వహణలో జి 20 ఆర్థిక వ్యవస్థల్లో భారత్ చాలా వెనుకబడి ఉందని, ఈ సందర్భంగా మూడీస్ గుర్తు చేసింది. భారత్ వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థగా, పారిశ్రామికీకరణ, పట్టణీకరణలోనూ, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలిచినప్పటికీ అవసరాలకనుగుణంగా నీటిలభ్యత లేదు. ఇప్పటికే తలసరి సగటు వార్షిక నీటి లభ్యత తక్కువగా ఉంది. 2021లో తలసరి సగటు వార్షిక నీటి లభ్యత 1,486 క్యూబిక్ మీటర్లుగా ఉంది. ఇది 2031 నాటికి 1,367 క్యూబిక్ మీటర్లకు పడిపోవచ్చని మూడీస్ అంచనా వేసింది. నీటి వనరుల మంత్రిత్వశాఖ ప్రకారం.. 1,700 క్యూబిక్ మీటర్ల కంటే తక్కువస్థాయి నీటి లభ్యత ఉంటే నీటి ఎద్దడిని సూచిస్తుంది. అదే 1,000 క్యూబిక్ మీటర్లుగా ఉంటే నీటి కొరతను సూచిస్తుంది.

భారత్‌లో పర్యావరణ మార్పుల వల్ల ఢిల్లీతోపాటు, ఉత్తరాది రాష్ట్రాల్లో 50 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. మరోవైపు భారీ వర్షాలు కురిసి వరదలు పోటెత్తుతున్నాయి. ఇలా అకస్మాత్తుగా వర్షాలు కురిసినా.. వర్షపు నీటిని నిలుపుకోవడానికి సరిపోదు. దీంతో మౌలిక సదుపాయాలకు కూడా ఇబ్బందులేర్పడతాయని మూడీస్ సంస్థ పేర్కొంది.

రుతుపవనాల వర్షపాతం కూడా క్రమేపీ తగ్గుతోందని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ట్రాపికల్ మెటియోరాలజీ (ఐఐటిఎం) తెలిపింది. 1950-2020 సమయంలో హిందూ మహాసముద్రం శతాబ్దానికి 1.20 డిగ్రీల సెల్సియస్ చొప్పున వేడెక్కింది. 2020-2100 మధ్య కాలంలో 1.7-3.8 డిగ్రీల సెల్సియస్‌కు పెరుగుతుందని ఐఐటిఎం తెలిపింది. సముద్ర ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల బలహీననమైన రుతపవన వర్షపాతం సాధారణంగా మారుతుంది. దీనివల్ల వర్షాలు లేక తరచుగా కరువు పరిస్థితులు తలెత్తే అవకాశం ఉందని ఐఐటిఎం పేర్కొంది.

## హోం మంత్రి అనిత కు శుభాకాంక్షలు తెలిపిన రత్నాకర్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ పాయక రావుపేట శాసన సభ్యులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ని తెలుగుదేశం పార్టీ విశాఖ జిల్లా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాదకద్రవ్యాల వినియోగం, గంజాయి సాగు, అక్రమ రవాణాలను నియంత్రిద్దాం




చింతపల్లి, (విశాఖ సమాచారమ్): అంతర్జాతీయ మాదకద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భముగా చింతపల్లి హనుమాన్ జంక్షన్ నుంచి స్థానిక డిగ్రీ కళాశాల వరకు చింతపల్లి అడిషనల్ యస్పి ప్రతాప్ శివకిశోర్ ఆద్వర్యంలో విద్యార్థులచే ఫ్ల కార్డులతో మానవహారంగా ఏర్పడి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా అడిషనల్ యస్పి ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో గంజాయి విచ్చలవిడిగా దొరకడంతో ముఖ్యంగా స్కూల్ ఏజ్ యువత మత్తుకు అలవాటు పడటం ఎక్కడికక్కడ చూస్తున్నామని, దేశవ్యాప్తంగా ఎక్కడ గంజాయి దొరికిన దాని మూలాలు ఏపీ లో అల్లూరిజిల్లా నుండే అని తెలుస్తుందని, దీనిపై ఉక్కుపాదం మోపాలని ఇక్కడ గంజాయి సాగు లేకుండా చేయాలని, కిందనుంచి వచ్చే గంజాయి వ్యాపారస్థులకు మీరు సహకరించి మీ జీవితాలను పాడు చేసుకోవద్దని తెలిపారు.

గంజాయి నిర్మూలనకు ఈ ప్రభుత్వం పోలిసులకు పూర్తి స్థాయి అనుమతులు ఇవ్వడం జరిగిందని, ప్రజలు కూడా దీనిపై అవగాహన కలిగి ఉండాలని, గంజాయి వ్యాపారం, అక్రమ రవాణా వల్ల కొన్ని వేల కుటుంబాలు విచ్చిన్నమవుతున్నాయని,

మాదకద్రవ్యాల పట్ల అవగాహన కల్పించి, దాని దుష్ప్రబావం వలన కలిగే పరిణామాలను విద్యార్థులకు తెలిపారు. ఎవరైనా గంజాయి సాగు చేయడం గాని, గంజాయి రవాణాకు పాల్పడిన వేంటనే టోల్ ఫ్రీ నెంబర్ 9381123100 కు కాల్ చేయాలని తెలిపారు.

భవిష్యత్ లో దీనిపై అనేక కార్యక్రమాలు చేపట్టి గంజాయి రహిత జిల్లాగా అల్లూరి జిల్లాను తీర్చి దిద్దుదామని విద్యార్థులకు ఆయన పిలుపునిచ్చారు.

# యువత మేలుకో డ్రగ్స్ ని వదులు కో...




అరకులోయ, (విశాఖ సమాచారమ్): అరకులోయలో బుధవారం ఉదయం 10 గంటలకు అరకు వేలే సిఐ రుద్ర శేఖర్ మత్తు పానీయల మరియు డ్రగ్స్ లాంటి మత్తు పదార్థాల అవగాహన కొరకు విద్యార్థులు తో భారీ ర్యాలీని నిర్వహించారు ఈ ర్యాలీలో వందల సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సిఐ రుద్ర శేఖర్ విలేకరుల తో మాట్లాడుతూ రోజు రోజుకి యువత గంజాయి కుకెన్ లాంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని ఆయన అన్నారు ఏజెన్సీలో ఎక్కువగా గంజాయి సాగుబడి జరుగుతుండడం వల్ల యువత అదే బాటలో నడవడం వల్ల ఎన్నో అవాంఛనీయ సంఘటనలు జరుగుతున్నాయని ఆయన అన్నారు పక్కపక్క రాష్ట్రాల నుండి ఈ గంజాయి దందా చేసే పడాబాబులు అమాయక గిరిజన యువతను వాడుకుంటున్నారని అందువల్ల ఎంతోమంది జైలు పాలవుతున్నారని ఆయన తెలిపారు ఇప్పటికైనా గిరిజన యువత మేలుకొని ఇలాంటి అడ్డదారులు తొక్కకూడదని తెలుసుకోవాలని ఆయన తెలియజేశారు ఇప్పటికైనా గిరిజన యువత ఎక్కడైనా గంజాయి సాగు గాని గంజాయి తాగిన వారిని గురించి గానీ తగిన సమాచారం ఫిర్యాదులు1450 నెంబర్ కు డయల్ చేయాల్సిందిగా కోరారు ఫిర్యాదు చేసిన ఫిర్యాదు దారులను గోప్యంగా ఉంచుతామని ఆయన అన్నారు అలాగే డ్రగ్స్ వినియోగించిన వారికి ఆరు నెలల నుండి సంవత్సరం ఉంటుందని మరియు డ్రగ్స్ అమ్మినవారికి 10 నుండి 20 సంవత్సరములు జైలు డ్రగ్స్ సంబంధిత నేరాలకు సాయంచేసిన 10 నుండి 20 సంవత్సరాలు జైలు శిక్ష పడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రుద్ర శేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## వీసీ, రిజిస్టర్లు తక్షణమే రాజీనామా చేయాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అసెంబ్లీ లోక్‌సభ ఎన్నికల రిజల్ట్ నేపథ్యంలో అన్ని రంగాలలో ప్రజలు మార్పు కోరినట్టుగా స్పష్టంగా కనబడుతుంది ఈ సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీలో కూడా విసీ రిజిస్టర్ ను కూడా మార్చాలని రిజిస్టర్ ఆఫీస్ వద్ద జరుగుతున్న 12 వ రోజుకు చేరిన నిరసన దీక్ష వద్ద ప్రొఫెసర్ సురపుడు అన్నారు. ప్రభుత్వం కూడా వీసీని రాజీనామా చేయాలని కోరినట్టు గా యూనివర్సిటీలో వార్తలు వినపడుతున్నాయి. అధికారులు తక్షణమే ప్రజల తీర్పును గౌరవించవలసిన అవసరము ఉన్నది. తొలగించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ లను కూడా విధుల్లోకి తీసుకోవాలని డాక్టర్ అర్జున్, ప్రెసిడెంట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కాంట్రాక్ట్ అసోసియేషన్, గెస్ట్ ఫ్యాకల్టీ లను కూడా తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కంసాలిడేటెడ్ పే ఇవ్వాలని ఈ సందర్భంగా సురేష్ మీనన్ కోరినారు, కృష్ణ యూనివర్సిటీ నుండి వచ్చిన అసిస్టెంట్ ప్రొఫెసర్ ను తిరిగి వెనక్కు పంపాలి అని డాక్టర్ పొన్నాడ శ్రీను కోరినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ మీనన్, డాక్టర్ అర్జున్, డాక్టర్ శ్రీను డాక్టర్ భాను ప్రొఫెసర్ సూరప్పుడు డాక్టర్ కళ్యాణి, డాక్టర్ దాస్ శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏయూకు ఏ.సి బహూకరణ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాలయం విద్య విభాగానికి నగరానికి చెందిన డాక్టర్ డి.వి గణపతి రాజు ఏ.సి ని అందించారు. బుధవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏ.సికి సంబంధించిన పత్రాలను విభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజుకు అందించారు. ఏయూ పూర్వ విద్యార్థిగా విభాగానికి తన సహకారంగా దీనిని అందించినట్లు డాక్టర్ డి.వి గణపతి రాజు తెలిపారు. భవిష్యత్తులో సైతం ఇదే విధమైన సహాయాన్ని అందిస్తామన్నారు.

# ఎమ్మెల్యే విజయచంద్రకు బ్రహ్మరథం

### పార్వతీపురంలో విజయచంద్ర సునామి





పార్వతీపురం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలుపొంది అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా నియోజకవర్గానికి వచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్రకు నాయకులు అభిమానులు కార్యకర్తలు బ్రహ్మరథం పట్టారు ఉదయం 8 గంటలకు వందలాది కారులతో విజయనగరం సమీపంలోని బైపాస్ రోడ్డు వద్దకు నాయకులు అభిమానులు కార్యకర్తలు చేరుకున్నారు అక్కడ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికి కార్ల ర్యాలీతో తోడుకొని వచ్చారు సీతానగరం మండలం లచ్చయ్యపేట వద్ద నియోజకవర్గ ప్రారంభం ప్రాంతం నుంచి భారీ బైక్ ర్యాలీతో మరింత మంది నాయకులు ఘన స్వాగతం పలికారు సీతానగరం, కాశీపేట, జోగంపేట గుచ్చిమి మరిపీవలస తదితర ప్రాంతాల్లో విజయ్ చంద్రకు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రారంభం నుంచి విజయచంద్ర కారుపై నుంచి ప్రజలకు అభివాదం చేస్తూ సాగారు . నర్సిపురం వైకెఎం కాలనీ తోపాటు పట్నంలోని ప్రధాన కూడలి వద్ద జనం బ్రహ్మరథం పట్టారు స్వాగతించారు పాత బస్టాండ్ ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీతో అభిమానులు నాయకుల కేరింతలు నృత్యాలతో యువత సందడి చేశారు తెలుగుదేశం జనసేన భాజపా నాయకులు అభిమానులు కార్యకర్తలు జండాలు చేతబట్టి జేజేలు పలుకుతూ విజయ్ చంద్ర వెంట కదం తొక్కారు పాత బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించి జనాలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు ప్రజలు నాయకులు అభిమానులు కార్యకర్తలు తనపై చూపిన అభిమానానికి కృతజ్ఞతని పేర్కొన్నారు . ఎన్డీఏ కూటమి ప్రభుత్వం సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి తన శక్తివంచన మేర కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

## మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్ షిండేను కలిసిన ముకేశ్ అంబానీ



ముంబయి : రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను కలిశారు. బుధవారం ఉదయం సిఎం నివాసానికి వెళ్లిన అంబానీ జులై 12 న జరగనున్న తన కుమారుడు అనంత్ అంబానీ వివాహానికి హాజరుకావాలని ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. అంబానీతోపాటు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ కూడా షిండేను కలిశారు. వారిని సాదరంగా ఆహ్వానించిన సిఎం కుటుంబసభ్యులు రాధికా మర్చంట్‌కు వినాయకుడి ప్రతిమను బహూకరించారు. కాగా అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ సోమవారం ముంబయిలోని అజయ్ దేవగన్ ఇంటికి వెళ్లి తమ వివాహానికి రావాల్సిందిగా స్వయంగా ఆహ్వానించారు. రిలయన్స్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్, వ్యవస్థాపకురాలు నీతా అంబానీ కాశీ విశ్వనాథుడిని దర్శించి తొలి వివాహ ఆహ్వాన పత్రిక సమర్పించి ఆశీస్సులు పొందారు. దర్శనానంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ " మన సాంప్రదాయం ప్రకారం ముందుగా భగవంతుడి ఆశీస్సులు తీసుకుంటాము. భగవంతుడికి వివాహ ఆహ్వాన పత్రికను సమర్పించాను. 10 ఏళ్ల తర్వాత ఇక్కడికి వచ్చాను. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి కాశీ విశ్వనాథ్ కారిడార్, నమో ఘాట్, సోలార్ ఎనర్జీ ప్లాంట్లు, పరిశుభ్రతను చూస్తుంటే సంతోషంగా ఉంది" అని తెలిపారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్ ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, పారిశ్రామికవేత్త వీరేన్ మర్చంట్ కుమార్తె రాధికా మర్చంట్‌ల వివాహం జులై 12న ముంబయిలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. 2022లో రాజస్థాన్‌లోని నాథ్‌ద్వారా పట్టణంలోని శ్రీనాథ్‌జీ ఆలయంలో వీరి నిశ్చితార్థం జరగ్గా ఇటీవల మార్చి 1 నుంచి 3 వరకు జామ్‌నగర్‌లో మూడు రోజుల పాటు ప్రీ-వెడ్డింగ్ వేడుకలు ఘనంగా జరిగాయి.

## కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం



కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, శ్రీధర్ బాబు, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వివేక్ తదితరులు పాల్గొన్నారు. కేంద్రమంత్రితో రాష్ట్ర రహదారులపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్డు సహా పలు అభివృద్ధి ప్రాజెక్టులపై గడ్కరీతో చర్చించారని తెలుస్తోంది. ఈ భేటీలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రోడ్ల అభివృద్ధితో పాటు అంతర్జాతీయ సంస్థల నుంచి రావాల్సిన నిధుల గురించి చర్చించారు.

# పఠాన్ కోట్ లో హై అలర్ట్



పఠాన్‌కోట్: భారత వాయుసేన కీలక స్థావరం ఉన్న పఠాన్ కోట్ జిల్లాలో భారీ ఆయుధాలతో ఇద్దరు ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు భద్రతా దళాలు గుర్తించడంతో బుధవారం జిల్లాలో హై అలర్ట్‌ను ప్రకటించారు. పలు గ్రామాల్లో దళాలు గాలింపు చర్యలు చేపట్టాయి. బోర్డర్ రేంజి డీఐజీ రాకేశ్ కుశాల్ మాట్లాడుతూ గత రాత్రి అనుమానాస్పద కదలికలను గుర్తించామని, ఆ ప్రాంతాన్ని పూర్తిగా కట్టుదిట్టపరిచామని తెలిపారు. ఇప్పటికే బీఎస్ఎఫ్, సహా అన్ని సెక్యూరిటీ ఏజెన్సీలకు అలర్ట్‌లు జారీ చేశామన్నారు. పఠాన్‌కోట్ ఎస్ఎస్‌పీ సుహైల్ ఖాసీంమిర్ ఈ వివరాలను వెల్లడిస్తూ ఇద్దరు సాయుధులు కోట్ భట్టియాన్ గ్రామ పరిసరాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈ ప్రాంతం జమ్మూ కాశ్మీర్‌లోని కథువా జిల్లాతో సరిహద్దులు పంచుకుంటోందన్నారు. ఈ అనుమానితులే కథువాలోని కోట్ పన్నూలో కూడా సంచరించినట్లు తెలిసిందని వెల్లడించారు. ఈ నెల 12వ తేదీన పాక్ నుంచి కథువా జిల్లా సుక్‌పాల్ గ్రామంలోకి చొరబడిన ఇద్దరు అనుమానితులను భద్రతా దళాలు కాల్చిచంపాయి. గతంలో 2016 జనవరిలో పఠాన్‌కోట్‌లోని వాయుసేన స్థావరంపై ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు. అప్పట్లో కూడా వారు ముందుగా వీధుల్లో తిరుగుతూ వాహనాలను హైజాక్ చేసి ఎయిర్‌ఫోర్స్ బేస్‌లోకి ప్రవేశించారు. ఆ తర్వాత అక్కడే భారీగా పెరిగిన గడ్డిలో దాక్కున్నారు. తెల్లవారుజామున సిబ్బంది క్వార్టర్స్‌లోకి ప్రవేశించి దాడి చేసి పలువురి ప్రాణాలను బలిగొన్నారు. వీరిని పూర్తిస్థాయిలో మట్టుబెట్టడానికి కొన్ని రోజులు వాయుసేన, ఇతర భద్రతా దళాలు శ్రమించాల్సి వచ్చింది. నాడు ఎయిర్‌ఫోర్స్ కీలక ఆయుధ సంపత్తికి ఎలాంటి నష్టం జరగలేదు.

# సినిమా



## దేవర.. ఎన్టీఆర్ కోసం ఆర్ఆర్ఆర్ రేంజ్ లోనే!



యంగ్ టైగర్ ఎన్టీఆర్ చాలా గ్యాప్ తీసుకొని చేస్తోన్న మాసివ్ యాక్షన్ ప్యాక్డ్ మూవీ దేవర. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. దాదాపు దేవర టాకీ పార్ట్ మొత్తం కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ఇంకా హీరో, హీరోయిన్స్ మీద చిత్రీకరించాల్సి సాంగ్స్ పెండింగ్ ఉన్నాయంట. ఇదిలా ఉంటే ఈ మూవీని మొదట అక్టోబర్ 10 కి రిలీజ్ చేయాలనుకున్న విషయం తెలిసిందే. ఇక రీసెంట్ గా సెప్టెంబర్ 27వ డేట్ ని ఫిక్స్ చేసుకున్నారు. అంటే ముందు అనుకున్న డేట్ కంటే రెండు వారాలు ముందుగానే దేవర సినిమా రిలీజ్ ని చిత్ర యూనిట్ ప్లాన్ చేస్తోంది. కొరటాల మూవీ కోసం చాలా స్పీడ్ గా వర్క్ చేస్తునారంట. ఈ సినిమాకి కోలీవుడ్ స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఎన్టీఆర్ బర్త్ డే సందర్భంగా రిలీజ్ చేసిన ఫియర్ సాంగ్ అందరికి బాగా కనెక్ట్ అయ్యింది. అలాగే మూవీ నుంచి వచ్చిన గ్లింప్స్ కూడా ఆకట్టుకుంది. దీంతో మూవీపైన అంచనాలు పెరిగాయి. ఆర్ఆర్ఆర్ తర్వాత తారక్ నుంచి రాబోయే పాన్ ఇండియా మూవీ ఇదే కావడంతో అభిమానులు చాలా హోప్స్ పెట్టుకున్నారు. కొరటాల శివ కూడా వారి అంచనాలని అందుకునే స్థాయిలోనే అవుట్ పుట్ రెడీ చేస్తున్నారంట. తారక్ కూడా దేవర మూవీ విషయంలో స్పెషల్ కేర్ తీసుకున్నారు. ఇప్పటికే ఈ మూవీ బిజినెస్ చాలా వరకు కంప్లీట్ అయినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంట ఈ సినిమా రెండు పాటలు మరింత స్పెషల్ గా ఉంటాయట. అందులో ఎన్టీఆర్ డాన్స్ తో ఇరగదీస్తాడు అని ఇండస్ట్రీ వర్గాలలో టాక్ వినిపిస్తోంది. తారక్ రామ్ చరణ్ తో కలిసి ఆర్ఆర్ఆర్ లో నాటునాటు పాటకి వేసిన స్టెప్పులు ఎవరు కూడా మరిచిపోరు. ఈ సినిమా అంతకు మించి హైఎనర్జిటిక్ సాంగ్స్ ని అనిరుద్ కంపోజ్ చేసారంట. ఈ సాంగ్స్ కచ్చితంగా ఫ్యాన్స్ ని ఆకట్టుకుంటాయనే మాట వినిపిస్తోంది. ఇందులో హీరోయిన్ జాన్వీ కపూర్ తో ఒక డాన్స్ నెంబర్ ఉంటుందంట. అయితే మాస్ యాక్షన్ కథలపైన ఫోకస్ చేసిన తర్వాత మన హీరోలు డాన్స్ లు చేయడం తగ్గించేశారు. కానీ తారక్ అంటే ఎవరికైనా ముందుగా గుర్తుకొచ్చేది డాన్స్. దీనిని దృష్టిలో ఉంచుకొని కొరటాల, అనిరుద్ కలిసి అదిరిపోయే డాన్స్ సాంగ్స్ ని ప్లాన్ చేసారంట. ఈ మూవీలో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడిగా నటించాడు. అలాగే ప్రకాష్ రాజ్, షైన్ టామ్ చాకో, మురళీ శర్మ, శ్రీకాంత్ కీలక పాత్రలలో కనిపించబోతున్నారు.

## 'కంగువ' కి టాలీవుడ్ సినిమాల అడ్డు..!



తమిళ స్టార్ హీరో కంగువ షూటింగ్ పూర్తి చేసుకుని నిర్మాణానంతర పనులు జరుపుకుంటున్న విషయం తెల్సిందే. ఇప్పటికే ఈ సినిమాను విడుదల చేయాలని భావించినా కూడా అది సాధ్యం కావడం లేదు. ఈ ఏడాదిలో కంగువ ఉంటుందా లేదా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి సమయంలో కంగువ నిర్మాతలు సినిమా విడుదల విషయంలో ఫ్యాన్స్ కంటే మాకు ఎక్కువ శ్రద్ద ఉంటుంది. ప్రతి విషయాన్ని కూడా బేరీజు వేసుకుని, ఆర్థిక పరమైన విషయాలను దృష్టి లో పెట్టుకుని సినిమాను విడుదల చేయాల్సి ఉంటుంది. ఫ్యాన్స్ కోరినప్పుడు మేము సినిమాను విడుదల చేయలేమని అన్నారు. భారీ బడ్జెట్ సినిమా అవ్వడంతో పాటు తెలుగు మరియు హిందీలో కూడా కంగువ భారీ వసూళ్లను రాబట్టాల్సి ఉంది కనుక పోటీ లేని సమయంలో విడుదల చేయాలని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ ఏడాది మొత్తం కూడా కంగువ కి టాలీవుడ్ సినిమాలతో పోటీ తప్పేలా లేదు. ఆగస్టు నుంచి మొదలుకుని డిసెంబర్ వరకు టాలీవుడ్ కు చెందిన పెద్ద సినిమాలు దేవర, పుష్ప 2, గేమ్ ఛేంజర్ మరి కొన్ని మీడియం రేంజ్ క్రేజీ సినిమాలు కూడా విడుదల అవ్వబోతున్నాయి. ఆ సినిమాలకు పోటీగా రావడం కంగువ మేకర్స్ కి ఇష్టం లేనట్లు తెలుస్తోంది. టాలీవుడ్‌లో కూడా భారీగా విడుదల చేయాలి కనుక కంగువ సినిమాను ఇక్కడ పోటీ లేని సమయంలో విడుదల చేయాల్సి ఉంటుంది. అందుకే కంగువ సినిమా విడుదల విషయంలో నిర్మాతలు జుట్టు పీక్కుంటున్నారు. టాలీవుడ్ నిర్మాతలు అయిన అల్లు అరవింద్, మైత్రి మూవీ మేకర్స్ వారితో కంగువ నిర్మాత జ్ఞానవేల్ రాజా సంప్రదింపులు జరుపుతున్నారనే సమాచారం అందుతోంది. డిసెంబర్ లో కంగువా విడుదల చేయాలని భావిస్తున్నప్పటికి పుష్ప 2 వల్ల ఆ ఆలోచనతో ముందుకు వెళ్లలేక పోతున్నట్లుగా సమాచారం అందుతోంది. అంతకు ముందు రావాలి అంటే గేమ్ ఛేంజర్ తో సమస్య. మరి ఈ సమస్యను కంగువ మేకర్స్ ఎలా అధిగమిస్తారో చూడాలి.

## భారతీయుడు-2 ట్రైలర్.. మరోసారి కమల్ విశ్వరూపం




విలక్షణ నటుడు కమల్ హాసన్.. వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. ఇప్పుడు రెండు వారాల వ్యవధిలో రెండు చిత్రాలతో అలరించనున్నారు. జూన్ 27వ తేదీన రిలీజ్ కానున్న పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ కల్కి మూవీలో యాస్కిన్ రోల్ పోషిస్తున్నారు కమల్. ఆ తర్వాత సూపర్ హిట్ మూవీ భారతీయుడు సీక్వెల్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. శంకర్ డైరెక్షన్ లో వస్తున్న ఈ మూవీపై మంచి అంచనాలు ఉన్నాయి. తమిళ ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్, రెడ్ జైంట్ మూవీస్ బ్యానర్లపై రూపొందుతున్న ఇండియన్-2 చిత్రంలో కమల్ హాసన్ తో పాటు సిద్దార్థ్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, ఎస్ జే సూర్య, బాబీ సింహా కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే మూవీ రిలీజ్ డేట్ ను జులై 12గా ప్రకటించిన మేకర్స్.. ప్రమోషన్స్ ను మోస్తరుగా నిర్వహిస్తున్నారు. తాజాగా మూవీ ట్రైలర్ ను విడుదల చేశారు."సేనాపతి తిరిగి వచ్చాడు. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న భారతీయుడు2 ట్రైలర్ ఇప్పుడు వచ్చింది. ఉత్కంఠ భరితమైన యాక్షన్, విజువల్స్ మిమ్మల్ని కట్టిపడేసేలా ఉన్నాయి" అంటూ ట్వీట్ చేశారు మేకర్స్. స్వాతంత్ర్య సమరయోధుడు వీరశేఖరన్ సేనాపతిగా కమల్ హాసన్ కనిపించారు. 1996లో వచ్చిన ఫస్ట్ పార్ట్ లాస్ట్ లో దేశాన్ని విడిచి వెళ్ళిన సేనాపతి.. చేసిన వాగ్దానం ప్రకారం మళ్ళీ తిరిగి వచ్చినట్లు చూపించారు. ట్రైలర్ ప్రకారం.. హీరో సిద్దార్థ్ సినిమాలో ఓ స్టూడెంట్. సమాజంలో తన చుట్టూ జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను ప్రశ్నిస్తూ ఉంటాడు. దీంతో అతడిని ఓ విషయంలో పోలీసులు అరెస్ట్ చేస్తారు. ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయని ట్విట్టర్ లో 'ఆయన మళ్లీ రావాలి' అని అంతా ట్రెండ్ చేస్తారు. దీంతో సేనాపతి రీఎంట్రీ ఇస్తారు. అప్పుడు ఏం జరిగింది? ఆయన ఏం చేశారు? అనే కాన్సెప్ట్ చుట్టూ సినిమా తిరుగుతున్నట్లు అనిపిస్తుంది. అయితే ట్రైలర్ లో కమల్ హాసన్ విభిన్నమైన గెటప్స్ లో కనిపించారు. సింపుల్ గా చెప్పాలంటే.. తన విశ్వరూపం చూపించారు. ఈ వయసులో షర్ట్ లెస్ యాక్షన్ కూడా చేశారు. కమల్ హాసన్ యాక్టింగ్ సినిమాలో వేరే లెవెల్ లో ఉన్నట్లు అనిపిస్తోంది. ఆయన చెప్పిన డైలాగ్స్ కూడా ఆకట్టుకుంటున్నాయి. మొత్తానికి భారతీయుడు 2 ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా సాగుతూ మూవీపై అంచనాలను పెంచేసింది. మరి సినిమా ఎలా ఉంటుందో చూడాలి.

## అయేషా పాప.. ఎద అందంతో స్టన్నింగ్..



బాలీవుడ్ బ్యూటీ ఆయేషా ఖాన్ గురించి అందరికీ తెలిసిందే. అప్పుడెప్పుడో ఒక తెలుగు సినిమా చేసి.. మళ్లీ ఇటీవల ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి వరుస అవకాశాలు అందుకుంటోంది అమ్మడు. స్పెషల్ సాంగ్స్ తోపాటు సైడ్ క్యారెక్టర్లు చేస్తూ సినీ ప్రియులను అలరిస్తోంది. తన అందం, అభినయంతో ఓ రేంజ్ లో కుర్రకారును ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ లో తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంటోంది ఆయేషా ఖాన్. సినిమాలు చేస్తూనే.. సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది ఈ బ్యూటీ. ఎప్పటికప్పుడు ఫ్యాన్స్ తో టచ్ లో ఉంటోంది ఆయేషా ఖాన్. కొత్త కొత్త పిక్స్ షేర్ చేస్తూ అందరి దృష్టిని ఆకర్షిస్తుంటోంది. ట్రెండింగ్ సాంగ్స్ కు రీల్స్ చేస్తూ తెగ ట్రెండ్ అవుతుంటోంది. సోషల్ మెసేజెస్ కూడా ఇస్తుంటోంది. ఎక్కువగా శారీల్లో మెరుస్తుంటోంది. చీరల్లో వేరే లెవెల్ అందాలు ఆరబోస్తూ అందిరినీ ఫిదా చేస్తుంటోంది ఆయేషా. రీసెంట్ గా కొత్త పిక్స్ షేర్ చేసింది బ్యూటీ. ఈసారి చీరలో కాకుండా.. మోడ్రన్ ఔట్ ఫిట్ లో సందడి చేసింది. గర్ల్స్ ఫేవరెట్ కలర్ అయిన బేబీ పింక్ కలర్ డ్రెస్ లో తళుక్కుమంది. ఫుల్ డిజైనింగ్ వర్క్ బ్లౌజ్ వేసుకున్న అమ్మడు.. ఓరగా చూస్తూ క్లీన్ బౌల్డ్ చేస్తోంది. సింపుల్ గా హెయిర్ లీవ్ చేసి కుర్రాళ్ల మనసులు దోచేస్తోంది. క్రేజీ క్యాప్షన్ తో నెటిజన్ల మైండ్ బ్లాక్ చేస్తోంది. ప్రస్తుతం ఆయేష పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ గా మారాయి. ఆయేషా ఖాన్ అందానికి ఎవరైనా ఫ్లాట్ అవ్వకుండా ఉంటారా అని నెటిజన్లు అంటున్నారు. బ్యూటీ సింపుల్ లుక్స్‌కు ఫిదా అయ్యామని చెబుతున్నారు. క్యూట్‌గా ఉంటూనే హీట్ పుట్టిస్తోందని కామెంట్లు పెడుతున్నారు. అందానికి ఇమేజ్ అంటూ కుర్రాళ్ళు తెగ పొగిడేస్తున్నారు. అలా బ్యూటీని ఆకాశానికెత్తేస్తున్నారు. టాలీవుడ్ లో మరిన్ని అవకాశాలు అందుకుని దూసుకుపోవాలని అంతా ఆశిస్తున్నారు. అయితే కొన్నేళ్ల క్రితం.. యంగ్ హీరో విశ్వక్ సేన్ గెస్ట్ రోల్‌లో నటించిన ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఆయేష ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత సినిమాలకు దూరమైన అమ్మడు.. బిగ్ బాస్ హిందీ సీజన్-17తో మంచి గుర్తింపు సంపాదించుకుంది. ఆ తర్వాత ఓం భీమ్ బుష్ మూవీతో అందరినీ ఆకట్టుకుంది. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాలో స్పెషల్ సాంగ్ తో అదరగొట్టేసింది. త్వరలోనే దుల్కర్ సల్మాన్.. లక్కీ భాస్కర్ తో సందడి చేయనుంది. మరి ఈ బ్యూటీ కెరీర్ ఎలా ఉంటుందో చూడాలి.

## ఐశ్వర్యతో సాయి ధరమ్ సంబరాల కథ ఏంటి..?





విరూపాక్ష హిట్ తో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తాడు అనుకున్న సాయి ధరమ్ తేజ్ అనూహ్యంగా గ్యాప్ తీసుకున్నాడు. మధ్యలో బ్రో సినిమాలో కనిపించినా కూడా అది పవన్ కళ్యాణ్ సినిమాగానే లెక్కలోకి వెళ్లి పోయింది. అందుకే సాయి ధరమ్ తేజ్ కొత్త సినిమాకు చాలా సమయం తీసుకున్నట్లయ్యింది. ఇటీవలే సాయి ధరమ్ తేజ్ కొత్త సినిమా ప్రారంభం అయ్యింది. రోహిత్ కేపీ దర్శకత్వంలో పీరియాడిక్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ సినిమాలో ఐశ్వర్య లక్ష్మీ హీరోయిన్ గా నటిస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటి వరకు అధికారికంగా ప్రకటన రాలేదు. కానీ ఇప్పటికే ఆమె షూటింగ్‌లో పాల్గొంటుందనే వార్తలు వస్తున్నాయి. 1947 కాలంలో సాగే ఒక కథ ఆధారంగా ఈ సినిమాను రూపొందిస్తున్నారు. సంబరాల ఏటి గట్టు అనే విభిన్నమైన టైటిల్ ను ఈ సినిమాకు పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఆ టైటిల్ ను రిజిస్టర్ చేయించారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయమై మరింత క్లారిటీ రావాల్సి ఉంది. విరూపాక్ష హిట్ నేపథ్యంలో తేజ్ సినిమాలకు మంచి బజ్ క్రియేట్ అయ్యింది. అందుకే ఈ సినిమాకు మంచి బిజినెస్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. అందుకే కాస్త ఎక్కువ బడ్జెట్ తోనే ఈ సినిమాను రూపొందిస్తున్నారు అంటూ మెగా కాంపౌండ్ నుంచి సమాచారం అందుతోంది. ప్రస్తుతం హైదరాబాద్ శివారు ప్రాంతంలో వేసిన ఒక విలేజ్ సెట్ లో సాయి ధరమ్ తేజ్ తో పాటు హీరోయిన్ ఐశ్వర్య లక్ష్మి లు సంబరాలకు సంబంధించిన షూటింగ్ లో పాల్గొంటున్నారని సమాచారం అందుతోంది. ఏ క్షణంలో అయినా ఈ సినిమా యొక్క అఫిషియల్ అనౌన్స్మెంట్ తో పాటు, ఫస్ట్ లుక్ పోస్టర్ లేదా గ్లిమ్స్ విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.

## సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు బాధితుల కోసం నిర్వహించిన గ్రామసభ విజయవంతం అయ్యింది



**సింహాచలం, (విశాఖ సమాచారమ్):** సింహాచలం బిఆర్‌టిఎస్ రోడ్డు బాధితుల కోసం నిర్వహించిన గ్రామసభ విజయవంతం అయ్యిందని అడవివరం మాజీ సర్పంచ్ పాశర్ల ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డి బిఆర్‌టిఎస్ రోడ్డు బాధితులు తమ గోడును వెళ్ళ బొచ్చుకున్నారు. అందరి ఆమోదంతో కొన్ని తీర్మానాలు చేశారు. ఇచ్చిన టిడిఆర్లు స్ట్రక్చరల్ కాంపెన్సేషన్సు మరల పరిశీలించి సర్వే చేసి అందరికీ సమానంగా 35వేల విలువచేసే టిడిఆర్లు 4, ప్రజెంట్ బుక్ వాల్యూ లో గల రేట్లతో స్ట్రక్చరల్ కాంపెన్సేషన్సు ఇవ్వాలి. జగన్ జీవో ప్రకారం పంచ గ్రామాల భూ సమస్య వలన టిడిఆర్లు చెల్లనిచో వి ఎం ఆర్ డి ఏ ద్వారా లేఔట్ వేసి స్థలానికి స్థలం పెదగదలి మాదిరిగా ఇప్పించవలసినది. సింహాద్రి అప్పన్న రథం సంవత్సరానికి నాలుగు సార్లు తిరవీధు చేసి బి.ఆర్.టి.ఎస్ రోడ్డు ఎక్కేటప్పుడు సక్రమంగా లేని రోడ్ అలైన్మెంట్ ను మార్చవలసినదని తీర్మానం. కాపు దిబ్బ, కుమ్మరిదిబ్బ, గాంధీనగర్ మొదలకు ప్రాంతాలలో అనుసంధానం చేసే రోడ్లను సక్రమంగా వేయాలని తీర్మానం. డిపిఆర్‌ని మార్చివేసి ప్రజా ప్రతినిధుల ప్రోద్బలంతో 30 నిరుపేద కుటుంబాలకు కుమ్మరి దిబ్బ వద్ద జరిగిన అన్యాయంలో సర్వే చేసి అడిషనల్ టి డి ఆర్ లు అడిషనల్ స్ట్రక్చర్ కాంపెన్సేషన్ ఇవ్వాలని తీర్మానం. సింహాచలం లో తరచుగా జరిగే ఉత్సవాలు, జనసంచారం వలన బిఆర్‌టిఎస్ రోడ్డు వేస్తే ఎన్నో ప్రమాదాలకు గురి కావచ్చని, కేవలం ఒక డివైడర్ మధ్యలో పెట్టి రోడ్డు వేయాలని తీర్మానం. జూలై 9వ తేదీన మరొకసారి గ్రామ సభ నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకొని స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు దగ్గరకు స్థానిక ఎంపీ మతుకుమిల్లి భరత్ దగ్గరకు వెళ్లి న్యాయం చేయాలని కోరుటకు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎన్ని భాస్కరరావు, దాసరి సన్యాసయ్య శెట్టి, లోగిస వరాహ నరసింహం, భోగాపు పైడిరాజు, మజ్జిబున్నీ, ఇజ్జురోతు వరలక్ష్మి, తమడాల సత్యవతి, శ్రీకాకుళపు వెంకటలక్ష్మి, బుచ్చిబాబు, రమేష్ దాసరి సత్యారావు దాసరి అప్పారావు, సిరిపురం మహేష్, తిమ్మడానా సూరిబాబు, లండ రాంబాబు, అంగటి రాజు, కోరాడ రాము మొదలగు వారు పాల్గొన్నారు.

## రామ్ కి ఫార్మా అక్రమంగా తవ్విన చెరువును మూసివేయాలి!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలంలో తానం గ్రామానికి అనుకొని అక్రమంగా రాంకీ ఫార్మా యాజ మాన్యం తవ్వకాలు చేసిన చెరువుని మూసివేయాలి డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం అక్రమంగా తవ్విన చెరువు పై రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేయడం జరిగిందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గ్రీన్ బెల్ట్ నిబంధనలోల్లంగించి తవ్వకాలు సాగించిన చెరువుని మూసివేయాలని ఆదేశాలు ఇచ్చిన నేటికీ మూసి వేయకపోవడం అన్యాయమన్నారు. ఈ చెరువులోకి ఫార్మా రసానికి వ్యర్ధ జలాలు చేరడం వలన భూగర్భ జలాలు నాశనం అవుతున్నాయని పశువులు మనుషులకి ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని వెంటనే ఈ చెరువును మూసి వేయాలని గ్రీన్ బెల్ట్ ని అభివృద్ధి చేయాలని, కాలుష్యం అరికట్టాలని తానం గ్రామ ప్రజలను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో రొంగలి అప్పారావు, వశ్రీ భవాని, వి.కణం నాయుడు, వశ్రీ అప్పారావు, ఆర్. ఎర్రయమ్మ, వి. సన్యాసి, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీలకు ఘనంగా సత్కారం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల్లో అద్భుతమైన మెజార్టీలతో విజయం సాధించి పార్లమెంట్ లో ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా రాజమండ్రి ఎంపీ, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురేందేశ్వరి, అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్, రాజ్యసభ మాజీ సభ్యులు, బీజేపీ నాయకులు జీవీఎల్ నరసింహరావులను సింహచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. మంగళవారం ఉదయం ఢిల్లీలో వీరిని వారి నివాసాల్లో కలుసుకుని సింహాద్రి నాధుడి జ్ఞాపికలు బహుకరించి, ప్రసాదాలను శ్రీనుబాబు అంద జేశారు. ఈ సందర్భంగా స్టీల్ ప్లాంట్ తో పాటు పలు అంశాలను శ్రీనుబాబు వారి దృష్టికి తీసుకువెళ్లారు. తెలుగు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అందరి అంచనాలకు మించి ఎంపీ లు పనిచేయాలని శ్రీనుబాబు ఆకాంక్షించారు.

## శ్రీకాకుళం పిలుపు సంస్థ ఆవరణలో ఫిష్ కాన్ సమావేశం




**శ్రీకాకుళం, విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు శ్రీకాకుళం పిలుపు సంస్థ ఆవరణలో ఫిష్ కాన్ సమావేశం జరిగింది.

ఈ సమావేశములో ఫిష్ కాన్ భవిష్యత్తు కార్యక్రమాల వివరాలు అనగా మత్స్యకారుల వృత్తి సమస్యలు, ప్రభుత్వ పథకాలు, వలసలు, రిజర్వేషన్లు, సామాజిక భద్రత పథకాలు , మహిళా సమస్యలు , వాతావరణ మార్పులు, విపత్తుల సమస్యలు , విద్య, వైద్య, నీరు,పారిశుధ్య సమస్యలు , ఉపాది హామీ పథకం, తదితర అంశాలపై ఫిష్ కాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ సురాడ రాజారావు వివరించారు .

ఫిష్ కాన్ డైరెక్టరు గణగళ్ళ రవి మాట్లాడుతూ ఫిష్ కాన్ ఉద్దేశ్యాలు వివరించారు , డైరెక్టర్లు చక్రవర్తి, కొనిరి కొ ర్లయ్య, మాట్లాడుతూ ఫిష్ కాన్ సంప్రదాయ సముద్ర తీర ప్రాంత మత్స్యకారుల కోసం పని చేస్తుందని వివరించారు

ఫిష్ కాన్ కార్యనిర్వహణ డైరెక్టరు అర్జిల్లి దాసు మాట్లాడుతూ ఫిష్ కాన్ కార్యక్రమాలు వివరించారు , జులై 22 న విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి వర్క్ షాపు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, ఈ వర్క్ షాపు కు ఈస్ట్ కోస్ట్ ఫిష్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొంటారని చెప్పారు, సూరాడ రాజారావు ఆధ్వర్యములో 3 వందల మంది మత్స్యకారుల తొను, చక్రవర్తి 4 వందల మంది మత్స్యకారుల తోను, గణగళ్ళ రవి 3 వందల మంది మత్స్యకారుల తోను శ్రీకాకుళం లో 11 మండలాలకు చెందిన వెయ్యి మంది మత్స్యకారుల తొ సభ్యత్వం చేయుటకు అంగీకరించారు.

ఈ సమావేశానికి సూరాడ రాజారావు అధ్యక్షత వహించారు.

34 మంది మత్స్యకారుల ప్రతినిధులు 13 గ్రామాల నుండి పాల్గొన్నారు.

## విస్తృతంగా పారిశుద్ధ్య డ్రైవ్ లు నిర్వహించాలి



**పార్వతీపురం/పాలకొండ, (విశాఖ సమాచారమ్):** వర్షాకాల సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా గ్రామాల్లో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. పాలకొండ నగర పంచాయితీ పరిధిలోని కస్పా వీధి, గరుగుబిల్లి మండలం తోటపల్లి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను బుధవారం పరిశీలించారు. ఆవాసాల ముందు మురుగు కాలువలలో నీరు నిల్వ ఉండటం గమనించి మున్సిపల్ కమిషనర్ సర్వేశ్వర రావును ప్రశ్నించారు. మురుగు కాలవల్లో నీరు పారే విధంగా కాలువల్లో పూడికతీత పనులు నిర్వహించాలన్నారు. చేతి పంపు కొలాయిల వద్ద, మురుగు కాలువల్లో దోమలు వృద్ధి చెందకుండా లార్వా నిర్మూలనకు క్లోరినేషన్ పిచికారి పనులు జరిపించాలని అన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించి పరిసరాలు పరిశుభ్రంగా ఉండే విధంగా పనులు చేపట్టాలన్నారు. నీరు కలుషితం కాకుండా మంచినీటి సరఫరా పైపులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రజలు అంటు వ్యాధులు, మలేరియా, డెంగ్యూ వంటి జ్వరాల బారిన పడకుండా ఇప్పటికే పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గరుగుబెల్లి మండలం తోటపల్లి గ్రామంలో పారిశుద్ధ్య కార్మికులు నిర్వహిస్తున్న మురుగు కాలువల్లో పూడికతీత పనులు నిశితంగా పరిశీలించారు. జల జీవనం మిషన్ క్రింద ఏర్పాటు చేసిన ఇంటింటికీ తాగునీరు కొలాయిలు ప్రజలు సరిపడా తాగునీరు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. నాలుగు వేల లీటర్ల నీరు సామర్థ్యం గల తాగునీటి ట్యాంకు ద్వారా సరిపడా తాగునీరు అందిస్తున్నట్లు అర్ డబ్ల్యూ ఎస్ అధికారులు తెలిపారు. మంచి నీటి ట్యాంక్ శుభ్రతకు వినియో గించే కిట్లు అందుబాటులో ఉన్నా యా, ఎప్పుడు శుభ్రపరిచినది, నీటి పరీక్షలు నిర్వహణ చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పాలిథిన్ కవర్ లు, చెత్త పేరుకుపోకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కల్పించి పరిసరాల పరిశుభ్రత పాటించేలా భాగస్వా మ్యం చేయాలని అన్నారు.

**స్టాప్ డయేరియా డ్రైవ్ లు :**

గ్రామాల్లో డయేరియా వంటి అంటు వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ తెలిపారు. పాలకొండ పట్టణం నీలమ్మ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని బుధవారం పరిశీలించారు. చిన్నారులకు చేతులు పరిశుభ్రంగా కడుక్కోనే విధానాన్ని అవ గాహన తోపాటు అలవరచాలని అన్నారు. చిన్నారులతో మాట్లాడి చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో అడిగి వారిలోని అవగాహనను పరీక్షించారు. అంగన్వాడీ కేంద్రంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్, పాలిక్ యాసిడ్ వంటి మాత్రలను నిల్వ ఉంచాలని ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ అధికారి సింహాచలం ను ఆదేశించారు. డయేరియా వంటి కేసులు నమోదు అయ్యాయా అనే విషయాలను ఆరా తీశారు. అంగన్ వాడి కేంద్రం నిర్వహణ పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో వైద్య అధికారులు శిబిరాలు నిర్వహించి అనుమానిత లక్షణాలు ఉన్న వారి రక్త నమూనాలు పరీక్షించి డయేరియా నిర్మూలనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె వరహార్, ఎంపీడీవో సూర్యనారాయణ, పంచాయితీ కార్యదర్శి శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యకరమైన దేశ భవిష్యత్తు కోసం యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** యువత, పిల్లలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండటం వలన దేశ భవిష్యత్తు ఎంతో ఆరోగ్యకరమైనదిగా రూపొందించవచ్చని జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి తెలిపారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుదవారం ఉదయం అనకాపల్లి రింగురోడు నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు.. సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీక్రిష్ణతో కలసి ర్యాలీను జెండా ఊపి జిల్లా కలెక్టరు ప్రారంభించారు. అనంతరం మానవ హారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ పిల్లలు యువత మాదక ద్రవ్యాల వినియోగం పట్ల ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులతో సదస్సులు సమావేశాలు నిర్వహించి యువత, పిల్లలు మాదక ద్రవ్యాలు విడనాడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృత నిశ్చయ్యంతో ఉన్నామని, అందుకు అనుగుణంగా కాలేజిలు మరియు పాఠశాలల్లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. అదే విధంగా ర్యాలీలు, అవగాహన సిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ సిసి క్యాడెట్లు ప్రతిజ్ఞ చేశారు.సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె.వి.మురళీక్రిష్ణ మాట్లాడుతూ అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయడంతో పాటు ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులకు వారిని తీసుకు వచ్చిన పాఠశాల యాజమాన్యాలకు అభినందన తెలిపారు. ఈ రోజు జిల్లా వ్యాప్తంగా మండలాల్లో కూడా అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా వంద రోజుల యాక్షన్ ప్లాన్ రూపొందించడం జరిగిందన్నారు. మాదక ద్రవ్యాల వ్యతిరేకంగా జిల్లా కలెక్టరు వారి ఆధ్వర్యంలో 63 విలేజ్ స్థాయి కమిటీలు, 16 మండల స్థాయి కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా ప్రజల్లో డ్రగ్స్ కు వ్యతిరేకంగా చైతన్యం కలిగించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కె. విజయభాస్కర్, జిల్లా ఫారస్ట్ అధికారి జి.లక్ష్మణ్, ఆర్. డి.ఒ. వి.రమామణి ఇతర శాఖల అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఎన్ సిసి క్యాడెట్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ రుద్ర మహా యాగం కరపత్రిక ఆవిష్కరణ



**చోడవరం, (విశాఖ సమాచారమ్):** చోడవరం నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక స్వయంభూ గంగా సమేత గౌరీశ్వరస్వామి దేవాలయంలో స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు చేతుల మీదుగా శ్రీ లక్ష్మీ గణపతి నవగ్రహ పూర్వక పంచాయతన సహిత చండీ శ్రీ రుద్ర మహా యాగం కరపత్రిక ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేఎస్ఎన్ మరియు స్థానిక అర్చకులు కొడమంచిలి చలపతి రావు శర్మ మాట్లాడుతూ.లోక రక్షణార్థం ,సర్వ జనులు సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని కోరుతూ ఆషాడ శుద్ధ ఏకాదశి నాడు జులై 17 నుండి జులై 20 వరకు త్రిరాత్ర దీక్షగా ఈ రుద్ర మహా యాగాన్ని బ్రహ్మర్షి శ్రీ పాద రాజశేఖర అవధాని గారి ఆధ్వర్యంలో మరియు బ్రహ్మర్షి బులుసు ప్రభాకర శర్మ గారి బ్రహ్మత్వం లో భారీ స్థాయి లో నిర్వహించనున్నట్లు తెలిపారు..

ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా విజయవంతం చేయాలని కోరుతున్నట్లు తెలిపారు

ఈ కార్యక్రమంలో ,గూనూరు మల్లు నాయుడు,జనసేన మూలి నాయుడు,సింగంపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Paderu (P.Ravi Kumar) : 94908 12271 Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.